

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**సినీ పరిశ్రమకు దిక్సూచి సింగీతం**

**సీఎం చంద్రబాబు నివాళి**

- వివరాలు 3 లో..

# గృహ నిర్మాణంలో నవశకం



- పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం
- 2029 నాటికి పేదలందరికీ పక్కా ఇళ్లు
- 3 లక్షల గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టాం
- మరో 6 లక్షలు మంజూరుకు కేంద్రం అంగీకారం
- 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలెట్ ప్రాజెక్టుగా 177 ఇళ్ల నిర్మాణం
- ఈ సాంకేతికతతో రెండేళ్లకు బదులుగా మూడునెలల్లోనే ఇళ్ల నిర్మాణం పూర్తవుతుంది
- బుర్రిపాలెం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

*రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని పేదలందరికీ వంద శాతం పక్కా ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో ఆదివారం కేంద్రమంత్రి శివరా జ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి పీఎంఏవై గ్రామీణ్ 2.0లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.14 కోట్లతో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ద్వారా చేపట్టనున్న 177 ఇళ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా శ్రీకారం చుట్టారు. పేదలకు సొంత ఇల్లు ఇవ్వాలన్న ఆలోచనకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో నిర్మించే ఇళ్లలో బయట వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.*

2



## పేదల కల నెరవేరుస్తున్న చంద్రబాబు సంకల్పం గొప్పది

- 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో ఇళ్ల నిర్మాణం దేశానికే రోల్ మోడల్
- విజనరీ నాయకత్వంలో ఏపీ ఇక షైనింగ్, అడ్వాన్స్డ్, అచీవింగ్ ఆంధ్రాగా మారుతోంది
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు



తెనాలి(చైతన్యరథం): ఏపీలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో చేపడుతున్న గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో ఆదివారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబుతో కలిసి శంకు స్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ విజనరీ నేత చంద్రబాబు నేతృత్వంలో ఏపీ ఇక షైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రాగా మారుతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్ప బలం గొప్పదని ప్రశంసించారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో ఏపీలో చేపడుతున్న గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలోగానే మరో 3 లక్షల ఇళ్లు, ఆ తర్వాత మరో 3 లక్షల ఇళ్లను కూడా ఏపీకి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. రైతుల కోసం కేంద్రంతో కలిసి అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల ఆర్థిక సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఏపీలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు అందరూ సుఖీభవ అనే విధానంలో ఏపీలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోం దని వ్యాఖ్యానించారు. వీబీజీ రామ్ జీ పథకంతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో డ్రైన్లు, రోడ్లు సహా వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రంసహకారం అందిస్తుందని వివరించారు. ఏపీని 360 డిగ్రీల కోణంలో సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.



ప్రజా స్పందనను..

## ఆగ్రహంగా వక్రీకరిస్తారా?

**జైరాం రమేశ్‌కు కౌంటర్**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మదనపల్లె సభలో ప్రసంగంపై ప్రజల నుంచి వ్యక్తమైన స్పందనను కాంగ్రెస్ సీని యర్ నేత జైరాం రమేష్ ప్రజాగ్రహంగా వక్రీకరిస్తూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చా రు. ప్రజల్లో కనిపించినది ఆగ్రహం కాదు.. వారి నుంచి వచ్చిన అపూర్వమైన స్పందన అని పేర్కొన్నారు.

4

# ఇంటింటికీ కొళాయి...

- ప్రతి కుటుంబానికీ తాగునీటి భరోసా
- రూ.30,156 కోట్లతో ప్రొద్దుటూరు నుంచి పనులు
- 'జల్‌జీవన్ మిషన్ 2.0- అమరజీవి జలధార'ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

3



*గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీ అమలుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ప్రొద్దుటూరులో జల్‌జీవన్ మిషన్ 2.0-అమరజీవి జలధార ఈ పనులను ప్రారంభించనున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఇంటి వద్దే సురక్షితమైన నీటిని అందించా లన్న లక్ష్యంతో ప్రభుత్వం భారీస్థాయిలో 'జల్‌జీవన్ మిషన్ 2.0-అమర జీవి జలధార' పనులను చేపడుతోంది.*

# ఏపీలో బీపీసీఎల్ ప్రాజెక్ట్‌కు గ్రీన్‌సిగ్నల్

## పర్యావరణ అనుమతుల జారీ ఉత్తర్వులు

*అమరావతి(చైతన్యరథం): భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరు చేస్తూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. రూ. లక్ష కోట్లకు పైగా అంచనా వ్యయంతో నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్ట్ సమీపంలో 6000ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ కాంప్లెక్స్ ద్వారా ఏడాదికి 9 మిలియన్ మెట్రి క్ టన్నుల సామర్థ్యంతో పెట్రోల్, డీజిల్, ఇతర పెట్రోకెమికల్ ఉత్పత్తులను తయారు చేయనున్నారు. ఈభారీ ప్రాజెక్ట్ ద్వారారాష్ట్రంలో వేలాదిమంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రాజెక్ట్ ప్రాంగణంలో 30 శాతం మేర (సుమారు 1,563 ఎకరాలు) గ్రీన్ బెల్ట్‌గా అభివృద్ధి చేసేందుకు బీపీసీఎల్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఈ ప్రాజెక్టు రాకతో రాష్ట్ర పారిశ్రామిక రంగానికి మరింత ఊతమివ్వనుంది. 2030 కల్లా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నది లక్ష్యం.*



చైతన్యరథం

# 2029 నాటికి పేదలందరికీ పక్కా ఇళ్లు

- 3 లక్షల గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టాం
- మరో 6 లక్షలు మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో
- పైలెట్ ప్రాజెక్టుగా 177 ఇళ్ల నిర్మాణం
- ఈ సాంకేతికతతో రెండేళ్లకు బదులుగా మూడునెలల్లోనే ఇళ్ల నిర్మాణం పూర్తవుతుంది
- బుర్రిపాలెం బహిరంగ సభలో సీఎం చంద్రబాబు
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



తెనాలి(చైతన్యరథం): రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని పేదలందరికీ వంద శాతం పక్కా ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పేదలకు సొంతిల్లు ఉంటే వారి జీవన ప్రమాణాలతో పాటు ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజక వర్గం బుర్రిపాలెంలో ఆదివారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి పీఎంఏవై గ్రామీణ్ 2.0లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.14 కోట్లతో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ద్వారా 177 ఇళ్ల నిర్మాణానికి చేపట్టిన పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారు కుటుంబంతో కలిసి ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75వేల ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంతో కేంద్రం 3లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ఈ 3లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే లోగానే మరో 3లక్షల ఇళ్లను, వచ్చే ఏడాది మరో 3 లక్షల ఇళ్లను మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అంగీకరించారని చెప్పారు. మొత్తంగా 9 లక్షల ఇళ్లను రాష్ట్రానికి మంజూరు చేసేందుకు కేంద్రం సహకరి స్తోందని తెలిపారు. పేదలకు సొంత ఇల్లు ఇవ్వాలన్న ఆలోచనకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. 3 లక్షల ఇళ్ల నిర్మాణం అంటే కేవలం ఇళ్ల నిర్మించడమే కాదు..3 లక్షల కుటుంబాల జీవితాల్లో మార్పునకు శ్రీకారం చుట్టే కార్యక్రమమని పేర్కొన్నా రు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు వేసిన ఓటుతో సంక్షేమం, అభివృద్ధిని ప్రతిఒక్కరికీ చేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో నిర్మించే ఇళ్లలో బయట వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సాంకేతికతతో రెండేళ్ల సమయానికి బదులుగా..మూడు నెలల్లోనే ఇళ్ల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. నిర్మించే ఇళ్లు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించినట్టు వివరించారు.

## పేదలకు రూ.52 వేల కోట్ల విలువైన స్థలాలు

పేదలకు పట్టాభిషేకంలో భాగంగా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి పేదలకు నివాస స్థలాలు అందించా మని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, మంగళగిరి సహా వివిధ ప్రాంతాల్లో రూ.52 వేల కోట్ల విలువైన స్థలాలను పేదలకు అందించామని చెప్పారు. ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి అండ గా నిలవడమే కూటమి ప్రభుత్వ అజెండా అని స్పష్టం చేశారు. గత పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం పూర్తిగా భ్రష్టుపట్టి పోయింది..2019-24 మధ్య 6 లక్షల పేదల ఇళ్లను రద్దు చేశారు..నివాసయోగ్యం కాని చెరువులు, గుట్టల్లో ఇంటి స్థలాలు ఇచ్చారని విమర్శించారు. దాదాపు 4 లక్షల మంది ఆ స్థలాలను వద్దంటూ వెనక్కి ఇచ్చేశారని తెలిపారు. ఇప్పుడు మళ్లీ పేదలకు పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి పోలవరం పూర్తయ్యేలోగా గోదా వరి నీటిని వినియోగించుకున్నామని చెప్పారు. ఎల్‌నినో వంటి తీవ్ర సంక్షోభ పరిస్థితుల్లోనూ కృష్ణా డెల్టాకు గోదావరి నీటిని తరలించి పంటలను కాపాడగలిగామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీటి సమస్య లేకుండా చేస్తామని చెప్పారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అంకురార్పణ చేశామని, రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన ఫలాల ఉత్పత్తి కేంద్రంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహ ర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం వేదికపై లక్ష్మీ అనే మహిళ కు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఇంటి పట్టాను అందజేశారు.












# రైతుల సంక్షేమం, పేదల గృహ నిర్మాణానికి
# అదనపు నిధులు, అనుమతులివ్వండి

- వ్యవసాయ, కిసాన్ డ్రోన్లకు చెందిన
- పెండింగ్ నిధులు విడుదల చేయండి
- కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు లేఖలు
- ఖరీఫ్ పంటల 100% సేకరణకు
- ముందస్తు ఆమోదం కోసం విజ్ఞప్తి
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు వినతి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రైతులకు మేలు చేకూర్చేలా, అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసి లబ్ధి కలిగించేలా కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను రాసిన లేఖలో సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇళ్లు కల్పించేలా అదనపు ఇళ్లను మంజూరు చేయాలనే అంశాలను కేంద్రం దృష్టికి తీసుకె ళ్లారు. ఖరీఫ్-2026కి సంబంధించి పీఎం-ఆశా పథకం కింద కందులు, పెసలు, మినుములు, జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగి, కొర్ర, వేరుశనగ వంటి 9 రకాల పంటల అంచనా దిగుబడిని 100 శాతం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి ముందస్తు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించి, తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి తప్పుతుందని పేర్కొన్నారు. కృష్ణా, కాకినాడ జిల్లాల్లో నిర్వహించిన పైలట్ ప్రాజెక్ట్ ఆధారంగా చేసిన మార్పులను ఎఫ్‌ఎఫ్‌ఎస్ యాప్‌లో చేర్చాలని, దీనివల్ల 2026-27 రబీ సీజన్ నాటికి ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సమర్ధవంతంగా అమలు చేయవచ్చని వివరించారు. ఆర్‌కేవీవై కిసాన్ డ్రోన్ కార్యక్రమానికి ఆమో దించిన రూ.52.164 కోట్ల పెండింగ్ నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. ఈ నిధులు అందితే రాష్ట్రంలోని 1,130 గ్రామాల్లో యంత్ర పరికరాల బ్యాంకుల ఏర్పాటు ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తవుతుందని లేఖలో తెలిపారు. అలాగే 5.69 లక్షల మట్టి నమూనాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ.10.24 కోట్ల కమిటెడ్ లయబిలిటీ నిధులను, 2026-27 సంవత్సరానికి రావలసిన రూ.61.97 లక్షల మిగులు కేటాయింపులను వెంటనే విడుదల చేయాలని కోరారు.

### హౌసింగ్ ఫర్ ఆల్‌కు సహకరించండి

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలుపుతూ మరో లేఖ రాశారు. 3 లక్షల కొత్త ఇళ్లను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు.. మరిన్ని ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత గృహ అవసరాలు తీరాలంటే మరో 6 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆ లేఖలో కోరారు. రాష్ట్రంలో మిగిలి ఉన్న గ్రామీణ గృహ అవసరాలను పూర్తిగా తీర్చి, 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి శాశ్వత ఇల్లు అందించా లన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. 6 లక్షల ఇళ్లను మంజూరు చేస్తే ఆ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఈ అంశాలపై వ్యక్తిగత చొరవ తీసుకుని నిధుల విడుదల, అవసరమైన అనుమతుల ప్రక్రియ వేగవంతం అయ్యేలా సంబంధిత అధికారులను ఆదేశిం చాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటికీ కొళాయి...

- ప్రతి కుటుంబానికీ తాగునీటి భరోసా
- 'జల్‌జీవన్ మిషన్ 2.0-అమరజీవి జలధార'ను
- ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్
- రూ.30,156 కోట్లతో ప్రొద్దుటూరు నుంచి పనులు





అమరావతి(చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూకూటమి ప్రభుత్వం మరో కీలకమైన ముందడుగేసింది. ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తామని ఎన్నికల మేని ఫెస్టోలో చెప్పిన హామీ అమలుకు ప్రభుత్వం నడుం బిగించింది. జల్‌జీవన్ మిషన్ పనులను రాష్ట్రంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేం దుకు 'జల్‌జీవన్ మిషన్ 2.0-అమర జీవి జలధార' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా చేపడుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి సోమవారం ప్రొద్దుటూరు లో ఈ పనులను ప్రారంభించనున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి ఇంటి వద్దే సురక్షితమైన నీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భారీస్థాయిలో 'జల్‌జీవన్ మిషన్ 2.0-అమర జీవి జలధార' పనులను చేపడుతోంది.

### మరో 27 లక్షల కుటుంబాలకు తాగునీటి సౌకర్యం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు 4,933 ఆవాసాల్లో 7.44లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లను అందించింది. 'అమరజీవి జలధార'లో భాగంగా మరో 27లక్షల కుటుంబాలకు తాగునీటి సదుపాయం కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇంటిం టికీ నీటిని అందించాలంటే కేవలం కొళాయి కనెక్షన్లు ఇస్తే సరిపోదని భావిం చిన ప్రభుత్వం.. నీటి వనరులు, శుద్ధి కేంద్రాలు, నిల్వ సామర్థ్యం, పైప్‌లైన్ నెట్‌వర్క్, నిర్వహణ వ్యవస్థను సమగ్రంగా ఉండేలా చర్యలు చేపట్టింది.

### గత ప్రభుత్వంలో జేజేఎం పథకం నిర్వీర్యం

గత ప్రభుత్వం అన్ని కేంద్ర ప్రాయో జిత పథకాలతోపాటు ప్రజలకు తాగు నీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకాన్నీ నిర్వీర్యం చేసింది. 2019లో ఈ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సమయంలో అనేక రాష్ట్రాలు పెద్దఎత్తున నిధులు తెచ్చుకున్నాయి. ఉత్తరప్రదేశ్ రూ.లక్షకోట్లు, రాజస్థాన్ రూ.85వేల కోట్లు, మధ్యప్రదేశ్ రూ.83 వేల కోట్లు, కర్నాటక రూ.63వేల కోట్లు, అస్సాం రూ.34వేల కోట్లు జల్‌జీవన్ మిషన్ కింద తీసుకున్నాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.26 వేల కోట్లకు మాత్రమే ప్రతిపాదనలు పంపి 5ఏళ్ల కాలంలో రూ.2,600కోట్లు మాత్ర మే ఖర్చు పెట్టింది. అది కూడా జలాశ యాల నుంచి శాశ్వతంగా నీరందేలా కాకు ండా బోర్ల ద్వారా తాత్కాలికంగా వచ్చేలా చేపట్టింది. అయితే నిరంతరాయంగా ప్రజలకు తాగునీరందించాలని కూటమి ప్రభు త్వం నిర్ణయించింది. 2024లో అధికారం లోకి వచ్చాక కేంద్రంతో మళ్లీ సంప్రదిం పులు జరిపి పథకం గడువును 2028 నాటికి పొడిగించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషిచేశారు. జల జీవన్ మిషన్ 2.0-అమరజీవి జల ధార పనులను రేపు ప్రొద్దుటూరు నియో జకవర్గం ఎమ్.ఎమ్.పల్లి నుంచి ప్రారం భించనున్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు

ఉదయం 09.00 గంటలకు ఉండవల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 10.20 గంటలకు ప్రొద్దుటూరు మండలం ఎమ్.ఎమ్.పల్లెకు చేరుకుంటారు. 10.35 గంటలకు జల్‌జీవన్ మిషన్ పైలాన్ ఆవి ష్కరిస్తారు. 10.45గంటలకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్రొద్దుటూరు పర్యట న ముగించుకుని మధ్యాహ్నం 02.30 గం టలకు అమరావతి చేరుకుంటారు.

# కేంద్రమంత్రితో సీఎం చంద్రబాబు భేటీ



అమరావతి(చైతన్యరథం): కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. తెనాలిలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనకు ముందు సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు ఉండవల్లిలో నివాసానికి కేంద్రమంత్రి వచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు.

# సినీ పరిశ్రమకు దిక్సూచి సింగీతం
## సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి(చైతన్యరథం): ప్రముఖ సినీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి అత్యంత బాధాకరమని సీఎం చంద్రబాబు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జన్మించిన ఆయన సినీ పరిశ్రమకు దిక్సూచిగా మారారు. వెండి తెరపై ఆయన చేసిన ప్రయోగాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. ఆయన భౌతికంగా దూరమైనా సినీ ప్రేమికుల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### బహుముఖ ప్రతిభాశాలి సింగీతం: మంత్రి లోకేష్

ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతికి మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. ప్రయోగాత్మక చిత్రాలతో దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన ఆయన మరణం చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు. మా తాతయ్య ఎన్టీఆర్, బాలా మామయ్యలతో కలిసి పనిచేసిన సింగీతం అనేక అద్భుతమైన చిత్రాలను అందించారు. బాలా మామయ్య కెరీర్‌లోనే ఆణిముత్యాల్లాంటి 'ఆదిత్య 369', 'భైరవద్వీపం' చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. 95 ఏళ్ల వయసులోనూ 'సింగ్ గీతం' చిత్రాన్ని తెరకెక్కించి రికార్డు సృష్టించిన బహుముఖ ప్రతిభాశాలి సింగీతం శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రకృతి సాగులో ఆదర్శం ఆంధ్రప్రదేశ్

## సీఎం చంద్రబాబుకు కేంద్రమంత్రి ప్రశంసలు



తెనాలి(చైతన్యరథం): ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు బుర్రిపాలెంలో జానకీరామ్ అనే రైతుకు చెందిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. సాగు పద్ధతులు, సాగు ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి రసాయనాలు, ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న రైతు జానకీరామ్‌ను కేంద్రమంత్రి అభినందించారు. ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబు... రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలిపారంటూ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతిసాగు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

ఎలాంటి ఎరువు లు, కెమికల్స్ వాడకుండా ప్రకృతి సాగు చేయడం చాలా ఆనం దాన్నిస్తోంది. బీజామృతం.. జీవామృతాలతో సాగు చేస్తున్నారు. ప్రకృతి సాగులో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్నారు. ప్రధాని లక్ష్యాలకు అనుగుణంగా ఏపీలో ప్రకృతి సాగు జరుగుతోంది. ప్రకృతిసాగుతో ప్రజారోగ్యం బాగుంటుంది.. భూసారం పెరుగుతుంది. భూసారం బాగుంటే చక్కటి పంట వస్తుంది... చక్కటి పంట వస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. పెద్దఎత్తున ప్రకృతి సాగు చేసేలా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబును అభినందించారు. ప్రకృతి సాగుకు చంద్రబాబు ఇస్తున్న ప్రోత్సాహంతో దేశంలో ఏపీ నెంబర్-1 స్థానంలో ఉంది. రైతు జానకీరామ్ మాట్లాడుతూ నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో ఎకరా వరి సాగుకు కేవలం రూ.7 వేలు మాత్రమే ఖర్చు అవుతోందని చెప్పారు. అదే రసాయన ఎరువులతో సాగు చేస్తే ఎకరాకు రూ.25 వేలు ఖర్చు అవుతుందని తెలిపారు. పెద్దఎత్తున సాగు ఖర్చులు తగ్గుతూ రైతుకు మేలు జరుగుతుంది. ప్రకృతి సాగుతో పండించిన ఉత్పత్తికి మార్కెట్టులో కూడా చక్కటి ధర లభిస్తోందని వివరించారు. అంతకముందు బుర్రిపాలెంలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళు లర్పించారు.



# ప్రజా స్పందనను.. ఆగ్రహంగా వక్రీకరిస్తారా?

## జైరాం రమేశ్‌కు సీఎం చంద్రబాబు, లోకేష్ కౌంటర్



అమరావతి(చైతన్యరథం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ మదనపల్లెలో ఏర్పాటు చేసిన సభలో ప్రజల నుంచి ఉత్సాహం, స్పందన వ్యక్తమైంది. అయితే కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ప్రజల స్పందనను 'ప్రజాగ్రహం'గా అభివర్ణిస్తూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు కౌంటర్ ఇచ్చారు. ప్రజల్లో కనిపించినది ఆగ్రహం కాదని,కార్యక్రమానికి హాజరైన వారి నుంచి వచ్చిన అపూర్వమైన ఉత్సాహం, స్వచ్ఛంద స్పందన అని పేర్కొన్నారు. ప్రజల ఉత్సాహం కారణం గా కార్యక్రమం సజావుగా కొనసాగేం దుకు తాను స్వల్పంగా జోక్యం చేసు కోవాల్సి వచ్చిందని తెలిపారు. మీ వ్యాఖ్యానం అసలు వాస్తవానికి చాలా దూరంగా ఉంది. ప్రజల ఆగ్రహంగా మీరు అబద్ధంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్నా రు. ప్రజల ఉత్సాహాన్ని ఆగ్రహంగా పొరబడటం ఆంధ్రప్రదేశ్, భారత్ ప్రజల మానసిక స్థితి నుంచి మీరు ఎంతగా వేరుపడి పోయారో మాత్రమే తెలియజేస్తుంది. రాజకీయం కోసం సామా జిక మాధ్యమాల్లో వ్యాప్తి చేసే కథనాలు ప్రజలు స్వయంగా అను భవించిన, వ్యక్తపరిచిన భావాలను మార్చలేవు అని పేర్కొన్నారు.

### ఆ అబద్ధపు ట్వీట్‌ను డిలీట్ చేయండి': లోకేష్

జైరాం రమేశ్ వ్యాఖ్యలకు మంత్రి లోకేష్ కూడా కౌంటర్ ఇచ్చారు. ఫేక్ న్యూస్‌ను ఎలా సృష్టిస్తారో.. దానిని నిజానిజాలు సరిచూసుకోకుండా సీని యర్ కాంగ్రెస్ నాయకులు ఎలా ప్రచా రం చేస్తారో అనడానికి ఇది నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక యువత ఆర్థిక మంత్రి ప్రసంగానికి ఎటువంటి ఆటంకం కలిగించలేదు. ఈ ప్రచారం ముమ్మాటికీ అబద్ధం. ఉత్సాహంగా ఉన్న జనం మధ్య జరిగిన సాధారణ సంభాషణను కావాలనే కట్ చేసి మార్చి, అల్లిన కథనాన్ని ప్రచారం చేస్తున్నారు. జైరాం రమేష్ గారు మీ స్థాయి సీనియర్ నాయకుడు పోస్టు చేసే ముందు నిజాలను సరిచూసుకోవాలి. కావాలని చేసే దుష్ప్రచారం సరైనది కాదు. ఆ అబద్ధాన్ని డిలీట్ చేయాలని ఎక్స్ వేదికగా లోకేష్ సూచించారు.

# జగన్ హయాంలో స్థానిక ఎన్నికల్లో అంతులేని అరాచకం



- కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా జరిపిస్తాం
- సంక్షేమం, అభివృద్ధితో ఎన్డీఏ అభ్యర్థులకు ఘన విజయం ఖాయం
- టీడీపీతోనే ముస్లింల సంక్షేమం సాధ్యం
- మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ ఉద్ఘాటన

కర్నూలు (చైతన్యరథం): వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అరాచకాలను రాష్ట్ర ప్రజలెవ రూ మర్చిపోలేదని మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ ధ్వజమెత్తారు. కర్నూలుజిల్లాలో ఆదివారం మంత్రి ఫరూక్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికల్లో అరాచకాలు, గొడవలు సృష్టించారని ధ్వజమెత్తారు. టీడీపీ వారిని బెదిరించి, అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డా రు. అందుకు భిన్నంగా తాము స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వ పథకాలను, తాము చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎన్టీఏ కూటమి అభ్యర్థు లను గెలిపిస్తారని ధీమావ్యక్తం చేశారు. ప్రజలు స్థానిక ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మంత్రి ఫరూక్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు హయాంలో ముస్లింల కోసం కమ్యూ నిటీ హాళ్లు, షాదీఖానాలను కట్టించా రని పేర్కొన్నారు. నంద్యాలలో ఎన్టీఆర్ పేరుతో షాదీఖానాను అప్పట్లో ప్రారం భించామని ప్రస్తావించారు. 1986లో కర్నూలులో ఏపీలోనే మొదటిసారిగా షాదీఖానా ఏర్పాటుచేశామని వెల్లడిం చారు. సీఎం చంద్రబాబు షాదీఖానా లకు నిధులు మంజూరు చేశారని తెలి పారు. ఉమ్మడి కర్నూలుజిల్లాలో రూ.60కోట్ల దాకా నిధులు మంజూరు చేశామని చెప్పారు.

జగన్ అధికారంలోకి వచ్చాక అన్నింటిని రద్దు చేశారని మంత్రి ఫరూక్ ఆగ్రహించారు. స్కూళ్లకు వెళ్లే పిల్లలందరికీ తమ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అందిస్తోందని తెలిపారు. ప్రజలు ఆహారం, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. హార్టికల్చర్ హబ్‌ను రాయలసీమ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పండ్ల తోటలు, ఆయిల్ పామ్ సాగుపై రైతన్నలు దృష్టి సారించాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు...

## రాయలసీమ అభివృద్ధిపైనా విషప్రచారమేనా?

- ప్రజా ప్రభుత్వంపై దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ విమర్శలు
- పబ్ జీ ఆడుకునే జగన్‌కు రైతుల సంక్షేమం, అభివృద్ధి పట్ల అవగాహన శూన్యం
- ఉద్యాన రంగంలో 17 శాతం నుంచి 21 శాతం వృద్ధి.. గణాంకాలే మా పనితీరుకు నిదర్శనం
- లక్ష కోట్ల పెట్టుబడులకు, బడ్జెట్ కేటాయింపులకు తేడా తెలియదా జగన్?
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు, అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తే అక్కసు అన్నట్లుగా ఆయన తీరు తయారైందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2019-24 మధ్య వైసీపీ ఐదేళ్ల పాలనపై ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై జగన్ పాఠాలు చెప్పడం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు' ఉందని ఎద్దేవా చేశారు. రాయలసీమకు పెట్టుబడులు రావడం, రైతులకు మెరుగైన ఆదాయం కల్పించే ప్రయత్నాలు జరగడం కూడా తప్పుగానే కనిపిస్తోందా అని ప్రశ్నించారు. తాడేపల్లిలో కూర్చొని రాజకీయ విమర్శలు చేయడం కంటే, రైతుల కష్టాలు, వారి సమస్యలు, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. రైతుల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు, జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని ఏ పరిస్థితికి తీసుకొచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని పబ్ జీ గేమ్ ఆడుకునే జగన్ కు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు ఎక్కడుందని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**లక్ష కోట్ల పెట్టుబడులకు, బడ్జెట్ కేటాయింపులకు తేడా తెలియదా?**

లక్ష కోట్ల పెట్టుబడులకు, రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులకు తేడా తెలియకుండా మాజీ సీఎం జగన్ విమర్శలు చేయడం సరికాదని మంత్రి అచ్చెన్నాయుడు ఆక్షేపించారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రైజింగ్ రాయలసీమలో భాగంగా పూర్వోదయ పథకం ద్వారా సుమారు రూ.40 వేల కోట్లు, ప్రైవేటు రంగం నుంచి రూ.60 వేల కోట్ల పెట్టుబడులు సమీకరించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రైవేటు పెట్టుబడులను కూడా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులుగా చూపించాలా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌లో భాగంగా 2014-19 మధ్య 5.9 లక్షల మంది రైతులకు 6.58 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటు కాగా, 2019-24 మధ్య జగన్ హయాంలో 2.6 లక్షల మంది రైతులకు 2.9 లక్షల హెక్టార్లలో మాత్రమే ఏర్పాటు చేసి రూ.1,166 కోట్లు బకాయి పెట్టారని తెలిపారు. తరువాత వచ్చిన కూటమి ప్రభుత్వం సబ్సిడీలను పునరుద్ధరించి రైతులకు మైక్రో ఇరిగేషన్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఉద్యాన రంగంలో 2014--19లో 17 శాతం, వైసీపీ హయాంలో 2019--24లో 9 శాతం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2024-25లో 21 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం 2014-19లో 2.91 లక్షల హెక్టార్లు పెరగగా, 2019-24లో 83 వేల హెక్టార్లు మాత్రమే పెరిగిందని, కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 71 వేల హెక్టార్లు పెంచిందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగులో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రూ.194 విలువైన ఆయిల్‌పామ్ మొక్కలను జగన్ పాలనలో రైతులు బ్లాక్ మార్కెట్‌లో రూ.400-రూ.500 వరకు కొనాల్సిన పరిస్థితి ఉండగా, కూటమి ప్రభుత్వం రాయితీని పునరుద్ధరించి రైతులకు ఉచితంగా మొక్కలు అందిస్తోందన్నారు. ఈ గణాంకాలు, ప్రభుత్వ చర్యలు రాయలసీమతో పాటు రాష్ట్ర ఉద్యాన రంగ అభివృద్ధిపై ప్రభుత్వ ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**రైతులను ఆదుకున్న చర్యలపై పంటలవారీగా చర్చకు సిద్ధమా?**

ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకునేందుకు మా ప్రభుత్వం చేపట్టిన మార్కెట్ జోక్య చర్యలను ప్రజల ముందుంచాం. ధరల స్థిరీకరణ నిధి కింద 2025-26లో రూ.300 కోట్లు కేటాయించగా, ఇప్పటికే సుమారు రూ.800 కోట్లు మద్దతు ధరల కోసం ఖర్చు చేశాం. ఇందులో పొగాకు రూ.271 కోట్లు, మామిడి రూ.261 కోట్లు,



ఉల్లి రూ.125 కోట్లు, కోకో రూ.14 కోట్లు, టమాటాకు రూ.12 కోట్లు ఖర్చు చేశాం. కోకో రైతులకు కిలోకు రూ.50 చొప్పున రూ.14 కోట్లు మంజూరు చేసి, రూ.11.8 కోట్లు ఖర్చు చేశాం. తోతాపూరి మామిడికి రూ.260 కోట్లతో కిలోకు అదనంగా రూ.4 చెల్లించే ఏర్పాటు చేశాం. 2026-27 సీజన్‌లో కూడా తోతాపూరి మామిడికి కిలోకు రూ.4 చొప్పున మద్దతు అందించి రైతులను ఆదుకున్నాం. 2017లో రూ.130 కోట్లు ఖర్చు చేసి 55 వేల మంది మిర్చి రైతులకు క్వింటాకు రూ.1,500 చొప్పున అదనంగా చెల్లించాం. వైసీపీ హయాంలో 2020లో మార్కెట్ రేటు రూ.12,000 ఉన్నప్పటికీ రూ.7,000 మద్దతు ధరగా నిర్ణయించి, అమలుకు అవసరమైన నిధులు ఇవ్వలేదు. రైతుల సంక్షేమంపై విమర్శలు చేసే వారు మా ప్రభుత్వ చర్యలపై పంటలవారీగా చర్చకు సిద్ధంగా ఉంటే, వాస్తవ గణాంకాలతో ప్రజల ముందే సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

**ఉచిత పంటల బీమా పేరుతో మీ పాలనలో జరిగినదేమిటి?**

ఉచిత పంటల బీమాపై మాట్లాడే ముందు వైసీపీ హయాంలో రైతులకు అందిన బీమా పరిహారంపై మాజీ సీఎం జగన్ సమాధానం చెప్పాలని మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. రబీ 2018-19 పంట బీమా పరిహారం కూడా 2020 జూన్‌లోనే విడుదలైనట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయని, 2019-20 నుంచి 2022-23 వరకు వివిధ సీజన్లలో బీమా పరిహారాలు చెల్లించబడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మా ప్రభుత్వం రైతు భాగస్వామ్యంతో పంటల బీమా అమలు చేస్తోంది. ఖరీఫ్ ఆహార, నూనెగింజల పంటలకు రైతు వాటా గరిష్ఠంగా 2 శాతంగా ఉండగా, మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. రైతులకు పంట నష్ట సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం విత్తన సంస్థలకు సుమారు రూ.471 కోట్ల బకాయిలు మిగల్చగా.. వాటిని చెల్లించి నాణ్యమైన విత్తనాల సరఫరాను బలోపేతం చేస్తున్నామని అచ్చెన్నాయుడు చెప్పారు. నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించడం వ్యవసాయ ఉత్పాదకతకు కీలకమని వ్యవసాయ శాఖ కూడా పేర్కొంటోంది. 2023 ఏప్రిల్, మే నెలల్లో అధిక వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న, జొన్న రైతులకు ఇవ్వాల్సిన రూ.5 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని గత ప్రభుత్వం విడుదల చేయలేదని మంత్రి తెలిపారు. వరికి ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు పెంచి, జూన్ 2024 నుంచి 2025 నాటికి 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు అందించామని మంత్రి వివరించారు.

**రైతు కుటుంబాలకు పరిహారం..**

**ప్రకృతి విపత్తు బాధితులకు సాయం**

ఆత్మహత్యలకు పాల్పడి వైసీపీ హయాంలో పరిహారం అందని 81 మంది రైతు కుటుంబాలకు రూ.5.67 కోట్ల పరిహారం చెల్లించామని, 2025-26లో రూ.22 కోట్ల బడ్జెట్ కేటాయించామని తెలిపారు. 150 మంది రైతు కుటుంబాలకు రూ.10.50 కోట్ల పరిహారం కోసం బిల్లులు సమర్పించామని, అందులో వైసీపీ హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న 82 మంది రైతుల కుటుంబాలు ఉన్నాయని చెప్పారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు రూ.50 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించామని, 2023 ఖరీఫ్, రబీ కరువు, డిసెంబర్ 2023 మిచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన 1,21,590 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.147 కోట్లకు కూడా బిల్లులు సమర్పించామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతు సంక్షేమంపై రాజకీయ విమర్శలు చేసే ముందు వాస్తవ గణాంకాలను పరిశీలించాలని, రైతులకు అందుతున్న బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పరిహారం వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికలు జరిపి తీరుతాం

- బీసీ రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు రాగానే నిర్వహిస్తాం
- వైసీపీ అడ్డంకులను అధిగమించి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎన్నికలు నిర్వహించకపోతే 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన సుమారు రూ.12 వేల కోట్ల నిధులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. నెల్లూరు పర్యటనలో ఆదివారం మున్సిపల్ ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశించారని చెప్పారు. అయితే బీసీ రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తీర్పు వచ్చిన వెంటనే ఎన్నికలకు వెళ్తామని పేర్కొన్నారు. 16వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రానికి సుమారు రూ.12వేల కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోతే ఆ నిధులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలు జరగకుండా వివిధ రకాల ఆటంకాలు సృష్టిస్తోందని, వాటన్నింటినీ అధిగమించి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు.

**23 మున్సిపాలిటీలకు అన్యాయం**

గతంలో 23మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించకుండా వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని నారాయణ విమర్శించారు. ఎన్నికలు జరగకపోవడంతో ఆయా మున్సిపాలిటీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు సైతం సక్రమంగా అందలేదన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**వార్డుల విభజన, రిజర్వేషన్లు ఈసీ పరిధిలో**

వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ ఎన్నికల సంఘం పరిధిలో ఉంటుందని మంత్రి తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన అనంతరం ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందన్నారు. అక్రమ కేసులు పెట్టి ప్రజలను,ప్రత్యర్థులను బెదిరించే ప్రభుత్వం ఎవరిదో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. విజన్‌తో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలను సైతం విజయవంతంగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# బనగానపల్లెలో అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలి

- నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాలు
- దస్తగిరి స్వామి దర్గా వద్ద నూతన షెడ్డు నిర్మాణానికి భూమిపూజ
- ఆర్డీవో కార్యాలయం, డ్రైనేజీ, బైపాస్ నిర్మాణ పనుల పరిశీలన
- భక్తులు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యమన్న మంత్రి



బనగానపల్లె (చైతన్యరథం): అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించిన మంత్రి.. నిర్మాణాల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై అధికారులతో సమీక్షించారు. నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

### దర్గాకు నూతన షెడ్డు

బనగానపల్లెలోని దస్తగిరిస్వామి దర్గా వద్ద నూతన షెడ్డు నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా సొంత నిధులతో షెడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వర్షాకాలంలో దర్గాకు వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ నిర్మాణంతో పరిష్కారం లభిస్తుందని చెప్పారు. దర్గాకు వచ్చే భక్తులు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు.

### ఆర్డీవో కార్యాలయ పనుల పరిశీలన

అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆర్డీవో కార్యాలయ భవనాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

### డ్రైనేజీ, బైపాస్‌పై ఫోకస్

ఆంజనేయస్వామి వీధిలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి..పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం యాగంటి పల్లె రోడ్డులో నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు పనులను పరిశీలించి పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి స్పష్టంచేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.



# భారతీయ సినిమాకు తీరని లోటు

**- సింగీతం మృతికి నందమూరి బాలకృష్ణ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి పట్ల నందమూరి నటసింహం బాలకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి భారతీయ సినిమాకు తీరని లోటుగా అభివర్ణించారు. సింగీతం మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆయన తమ కుటుంబానికి చాలా సన్నిహితులుగా ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు.

మేమిద్దరం కలిసి మూడు విభిన్నమైన క్లాసిక్ చిత్రాలను అందించాము. తెలుగు సినిమాకే కాకుండా భారతీయ సినిమాకే ఒక కొత్త ముద్ర వేసిన 'ఆదిత్య 369'.. తెలుగులో మొట్టమొదటి కంప్యూటర్ గ్రాఫిక్స్ ఆధారిత చిత్రంగా రూపుదిద్దుకుని, బాక్సాఫీస్ వద్ద చరిత్ర సృష్టించి, జానపద చిత్రాలలో ఇప్పటికీ తిరుగులేనిదిగా నిలిచిన 'భైరవ ద్వీపం'.. పౌరాణిక చిత్రం 'శ్రీ కృష్ణార్జున విజయం'.. ఈ మూడు చిత్రాల ద్వారా, ఒకే దర్శకుడి సారథ్యంలో నేను సాంఘిక, చారిత్రక, జానపద, పౌరాణిక అనే నాలుగు ప్రధాన జానర్‌లలోని పాత్రలను పోషించాను. ఆ జ్ఞాపకాలను నేను ఎప్పటికీ మరచిపోలేను. మా నాన్నగారు తొలిసారిగా శ్రీకృష్ణుడి పాత్ర పోషించిన చిరస్మరణీయ చిత్రం 'మాయాబజార్' కోసం గొప్ప దర్శకుడు కె.వి. రెడ్డి వద్ద సింగీతం సహాయకుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత, ఆయన మా నాన్నగారి అనేక చిత్రాలకు అసోసియేట్‌గా పనిచేశారు. అందువల్ల, మా కుటుంబానికి ఆయనతో సినిమా రంగానికి అతీతమైన ఒక ప్రత్యేకమైన బంధం ఏర్పడింది. సింగీతం అన్ని విధాలా అసలు సిసలు దిగ్గజ దర్శకుడు. ఆయన 94 ఏళ్ల వయసులో తన చివరి శ్వాస వరకు వివిధ భారతీయ భాషలలో మరపురాని సినిమా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు, భారతీయ చిత్ర పరిశ్రమకు పూడ్చలేని నష్టం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. సింగీతం కుటుంబ సభ్యులకు మా నందమూరి కుటుంబం పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్‌ఎఫ్ భరోసా

- ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ
- నిడదవోలులో రూ. 1.02 కోట్ల విలువైన 205 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీలు పంపిణీ చేసిన మంత్రి




నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల పేదలు వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గానికి చెందిన 205 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 1,02,82,199 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ 198 మందికి రూ.76,73,564 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఏడుగురికి రూ.26,08,635 విలువైన ఎల్వోసీ పత్రాలు అందించామన్నారు.నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ, ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా మొత్తం 1382 మంది బాధితులకు రూ. 9,07,58,066 ఆర్థిక లబ్ధి చేకూర్చామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నదరఖాస్తులను కూడా సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కరించివారికి కూడా మంజూరయ్యేందుకు కృషి చేశామన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పేదప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అర్హులైన నిరుపేదలకు ప్రతి 15రోజులకు ఒకసారి నిరంతర ప్రక్రియగా ఈ ఆర్థిక సాయం అందజేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. తీవ్ర అనారోగ్యం, అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కాకుండా సీఎంఆర్‌ఎఫ్ భరోసానిస్తోందని, కార్పొరేట్ వైద్యం పేదవాడికి భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సహాయాన్ని అందిస్తోందన్నారు. బాధితుల కళ్ళల్లో నిండిన ఆనంద భాష్పాలే... ఈ ప్రభుత్వ పాలనకు నిజమైన ఆశీస్సులు అన్నారు.

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్ర సహకారంతో హెల్దీ వెల్దీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు బాటలు వేస్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న కూటమి ప్రభుత్వంలో సహాయం పొందుతున్న ప్రతి లబ్ధిదారు కూటమి ప్రభుత్వాన్ని అమృత హస్తాలతో ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకు నేలా జాగ్రత్త పడాలని సూచించారు. క్రమ శిక్షణా యుతమైన జీవితాన్ని గడిపితే ఆరోగ్యం బాగుంటుం దన్నారు. ప్రజాసేవకుడిగా తన సహకారం ప్రజలకు ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు.

సీఎంఆర్‌ఎఫ్ పేద ప్రజల వరప్రదాయిని అని, సకాలంలో నిధులు విడుదల చేస్తూ పేదలను ఆదుకుంటున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా ఆపత్కాలంలో తక్షణ ఆర్థికసాయం అందించి ఆదుకున్నందుకు ప్రభుత్వానికి,స్థానిక శాసనసభ్యులు,మంత్రి కందుల దుర్గేష్‌కు లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సముద్రంలో మత్స్యకారుడి గల్లంతు బాధాకరం

- అన్ని విధాలా అండగా ఉంటాం
- కుటుంబ సభ్యులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ



మచిలీపట్నం (చైతన్యరథం): సముద్రంలో చేపల వేటకు వెళ్ళి మచిలీపట్నానికి చెందిన మత్స్యకారుడు గల్లంతు కావటం బాధాకరమని మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన గోపిరాజు కుటుంబ సభ్యులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం పరామర్శించారు. సమాచారం తెలిసిన వెంటనే శనివారం నుంచి మత్స్యకారులు, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటాం. వేటకు వెళ్లే సమయంలో మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పడవల భద్రతను పర్యవేక్షించాలి. వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పకుండా లైఫ్ జాకెట్స్ ధరించేలా చర్యలు తీసుకుంటాం. గోపిరాజు కుటుంబ సభ్యులకు త్వరలోనే ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి రవీంద్ర భరోసా ఇచ్చారు.

# బందరు భవిష్యత్తు బంగారు మయం

- ఇక అద్భుత నగరంగా మన మచిలీపట్నం
- ప్రజల మద్దతుతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోంది
- పోర్టుతో పారిశ్రామికాభివృద్ధి, వేలాది ఉద్యోగాలు
- ఐదో రోజు వార్డు దర్శన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నం చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని 18, 19, 22, 23 వార్డుల్లో ఆదివారం పర్యటించిన మంత్రి మట్లాడుతూ ప్రజలకు మేలు చేయడం, నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేంద్రంగా మార్చడమే తన ముందున్న లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశాం. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయి తెలుసుకునేందుకు డివిజన్లలో పాదయాత్ర నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామనవారు.

ఎంతో చరిత్ర కలిగిన మచిలీపట్నం తర్వాత తర్వాత నిర్లక్ష్యానికి గురైంది. కానీ ఆ చరిత్రను పునరుద్దరించే లక్ష్యంతో 2014-19లో బందరు అభివృద్ధికి పునాదులు వేశాం. అనేక కార్యక్రమాలు చేపట్టాం. బందరులో పోర్టు నిర్మాణం జరిగితేనే మనకి అవకాశాలు వస్తాయి, పరిశ్రమలు వస్తాయి. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించాం. మనం అంతగా పోరాటాలు చేస్తుంటే.. 2006లో బందరుకి పోర్టు అక్కర్లేదు, గోగిలేరులో కట్టుకోండి అని నాడు ఎమ్మెల్యేగా ఉన్న పేర్ని నాని సంతకం పెట్టారు. అప్పుడు మనం పోరాటాలు చేశాం. 500 రోజులకు పైగా నిరాహార దీక్షలు చేశాం. అయినా నాటి దీక్షలను కూడా పేర్ని నాని అవమానించాడు. ఆ ఉద్యమంలో జెండా మాస్టర్ దాదాపు 75 సంవత్సరాల వయస్సులో కూడా పోరాడారు. చివరికి నాటి ప్రభుత్వం దిగొచ్చి 2007లో బందరు పోర్టు బందరులోనే కడతామని హామీ ఇచ్చారు. అది జరిగి కూడా 20 సంవత్సరాలు అవుతోంది. 2014-19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్ర బాబుతో మాట్లాడి రైతుల్ని ఒప్పించి బందరు పోర్టు పనులు ప్రారంభించాం. 2019ఎన్నికల్లో వైసీపీ రావ డంతో పనులు మళ్లీ వెనక్కి వెళ్లిపోయాయి. 5 సంవ త్సరాలు కాలయాపన చేశారు. చివరిలో తూతూ మంత్రంగా కమీషన్ల కోసం తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారు.కూటమి ప్రభుత్వం మళ్లీవచ్చింది. కాంట్రాక్టర్ల వెంటపడి 70% పనులు పూర్తిచేశాం.బెర్తులన్నీ పూర్తిచేశాం.బ్రేక్ వాటర్ల నిర్మాణం చేశాం. సముద్రంలోకి 11 కిలోమీటర్లు డ్రెడ్జింగ్ చేస్తున్నాం. నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తాం. బందరు పట్నానికి మళ్లీ మంచి రోజులు రానున్నాయని మంత్రి రవీంద్ర విశ్వాసం వ్యక్తం చేశారు.

### ప్రధాని సహకారంతో...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో పోర్టు పనులు పూర్తికాబోతున్నాయి. మచిలీపట్నానికి మంచి రోజులు వస్తున్నాయనే శుభతరుణంలో ప్రతి ఒక్కరినీ కూడా భాగస్వాములను చేయాలని ఈ యాత్ర మొదలుపెట్టాం. మన అదృష్టం, మరొక పరిశ్రమ వచ్చింది. బందరు పోర్టు 4,000 కోట్లు అయితే, బందరులో 'గోవా షిప్‌యార్డ్' సంస్థ రూ.8,000 కోట్లతో 10,000 మందికి ఉపాధి కల్పించే సంస్థ ఏర్పాటు కాబోతోంది. దానివల్ల మన ప్రాంతానికి ఇంకా మరిన్ని పరిశ్రమలు రావడానికి అవకాశాలున్నాయి. తద్వారా మరో రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయి. వేలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి రవీంద్ర చెప్పారు.

### పర్యాటకంగా అభివృద్ధి..

పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గతేడాది బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. టూరిజమ్‌ను ఆకర్షించాలి, రిసార్ట్స్ రావాలి అనే ఉద్దేశంతో అనేక కార్యక్రమ్మలు చేస్తున్నాం. అదే సమయంలో దేశ వ్యాప్తంగా చూసుకుంటే.. ఖైరతాబాద్‌లో లేకపోతే ముంబైలో అతిపెద్ద వినాయక విగ్రహాలు పెడతారు. మన ప్రాంతంలో కూడా వినాయకుడిని పెట్టుకుని ఆ టూరిజమ్‌ను కూడా చూపిద్దాం అనే ఉద్దేశంతో 63 అడుగుల సాగర తీర మహా గణపతి విగ్రహం ఏర్పాటు చేసుకున్నాం. అదే కాదు బందరు లడ్డూని రూ.25 లక్షలకు కొనుగోలు చేయడం ద్వారా దేశంలో 6వ అతిపెద్ద లడ్డూగా మన బందరు నిలిచింది. మనకి మంచి రోజులు వస్తున్నాయి. అభివృద్ధి పథంలో మనం ముందుకు వెళ్తున్నామని మంత్రి రవీంద్ర అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.7.5కోట్ల వ్యయంతో మున్సిపల్ ఆఫీస్ నిర్మిస్తున్నాం. పిరంగితిప్పను కూడా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం. కోటి రూపాయల వ్యయంతో అద్భుతమైన మున్సిపల్ పార్క్ నిర్మాణం చేస్తున్నాం. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో సమస్య ఉంటే ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండేది. కానీ నేడు డ్రైనేజీలకు నిధులు తీసుకొచ్చాం. రూ.300కోట్లతో మచిలీపట్నం మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు... పెన్షన్లు, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ జి ప్లస్ 3 ఇళ్లు నిర్మాణం చేశాం. హౌసింగ్ పేరుతో వైసీపీవాళ్లు మోసంచేశారు. సెంటు భూమిలో ఇల్లు ఎలా కట్టుకుంటాం? ఇప్పటికే ఇళ్లు కట్టుకున్న వారికి మనం ఏమీ చేయలేం. కానీ ఇళ్లు ప్రారంభించుకోని వాళ్లకు రెండు సెంట్ల భూమి ఇచ్చి, రూ.2,80,000 ఇచ్చి ఇళ్లు పూర్తి చేయిస్తాం.

మచిలీపట్నంలో ఈ స్థాయి అభివృద్ధి కొనసాగాలన్నా, సంక్షేమం అమలు కావాలన్నా మీ మద్దతు, ఆశీస్సులు కావాలి.అందుకే ఐదురోజులుగా ప్రజా చైతన్య యాత్ర కొనసాగిస్తున్నాం. బందరు అభివృద్ధిని ఈ రోజు ప్రపంచం మొత్తం చూస్తోంది. మనవాళ్లు ఎక్కడున్నా కూడా బందరుకి మంచి రోజులు వచ్చాయని భావిస్తున్నారు. స్వర్ణ బందరుగా మన మచిలీపట్నం మారబోతోంది. వికసిత బందర్, బంగారు బందరుగా మనమచిలీపట్నం రూపుదిద్దుకుంటోందని అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, గోపు సత్యన్నారాయణ, మోట మర్రి బాబా ప్రసాద్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యువత ఉత్సాహాన్ని నిరసనగా చిత్రీకరిస్తారా?

- కాంగ్రెస్ నేత జైరాం రమేష్‌పై ఎంపీలు సానా సతీష్, చింతకాయల విజయ్ ఆగ్రహం
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మదనపల్లె సభపై అసత్య ప్రచారంపై మండిపాటు
- తక్షణం ఎక్స్‌లో పోస్ట్ తొలగించాలని డిమాండ్

అమరావతి (చైతన్యరథం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ మదనపల్లె సభపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ అసత్య ప్రచారం చేయడం సరి కాదని రాజ్యసభ సభ్యులు సానా సతీష్, చింతకాయల విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లె సభలో యువత ఆగ్రహంతో నిర్మలా సీతారామన్ ప్రసంగాన్ని అడ్డుకున్నారంటూ జైరాం రమేష్ ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌పై సతీష్, విజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈమేరకుఎక్స్‌లో ఇద్దరు ఎంపీలు వేరువేరుగా పోస్టులు పెట్టారు.

స్థానిక యువత ఉద్యోగాల కోసం డిమాండ్ చేస్తూ నిర్మలా సీతారామన్ ప్రసంగానికి అంతరాయం కలిగించారనటం వాస్తవాలను వక్రీకరించటమేనన్నారు. అక్కడ కనిపించింది ఉత్సాహభరితమైన జనసందోహం మాత్రమే. కార్యక్రమం సజావుగా సాగడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఉత్సాహాన్ని అదుపు చేయాల్సి వచ్చింది. ఆ ఉత్సాహాన్ని ప్రజాగ్రహంగా చిత్రీకరించడం పూర్తిగా అవాస్తవం. ఒక కల్పిత రాజకీయ కథనంలో పావులుగా ఆంధ్రప్రదేశ్ యువతను వాడుకోవాలని చూటడం బాధ్యతా రాహిత్యం. తీవ్రమైన ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను సరిచూసుకోవాల్సిన బాధ్యత ప్రజా జీవితంలో ఉన్నవారికి ఉంటుందని జైరాం రమేష్‌కు ఎంపీలు హితవు పలికారు. రాజకీయాల్లో తప్పుడు సమాచారానికి తావు ఉండకూడదు. రాజకీయ అజెండాను అమలు చేసేందుకు ఎడిట్ చేసిన వీడియోలను ప్రచారం చేస్తూ, వాస్తవాలను వక్రీకరించడం బాధ్యతాయుతమైన నాయకులు చేయాల్సిన పని కాదు, ముఖ్యంగా ఉన్నత పదవులలో ఉన్నవారి నుండి ఇలాంటి చౌకబారు ఆరోపణలు అస్సలు ఊహించలేం.

ప్రజల ఉత్సాహాన్ని ఆగ్రహ కథనంగా మార్చడం అందరినీ తప్పుదోవ పట్టించడమే. క్షేత్రస్థాయి వాస్తవాలకు ఏ మాత్రం సంబంధం లేని కథనాన్ని ప్రచారం చేయటం రాష్ట్ర యువతను అవమానించడమే. జైరాం రమేష్ ఇప్పటికైనా వాస్తవాలను సరిచూసుకుని, తప్పుడు ఆరోపణను ఎక్స్‌నుంచి తొలగించాలని ఎంపీలు సతీష్, విజయ్ డిమాండ్ చేశారు.

# 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్లు

## బుర్రిపాలెం, ఓటులనాయుడుపాలెంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మాణానికి శ్రీకారం

తెనాలి(చైతన్యరథం): గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబు త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా చేపట్టిన గృహ నిర్మాణ ప్రాజెక్టును సందర్శించారు. గృహ నిర్మాణ రంగంలో ఆధు నిక సాంకేతికతను వినియోగించేందుకు బుర్రిపాలెం, ఓబుల నాయుడుపాలెం గ్రామాల్లో రూ.14కోట్లతో 3డీ కాంక్రీట్ ప్రింటిం గ్ ద్వారా 177ఇళ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా శ్రీకారం చుట్టారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు గురించి అధికారులు వివరించారు. 3డీ ప్రింటింగ్ సాంకేతికతతో తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో పటిష్టమైన ఇళ్లను నిర్మించవచ్చని వివరించారు. సీబీఆర్ఐ అధికారులు వారికి త్రీడీ టెక్నాలజీ నిర్మాణ ప్రక్రియ గురించి వివరించారు. కేవలం 10రోజుల్లో ఒక ఇంటిని ఈ సాంకేతికతో నిర్మించే అవకాశముందని తెలిపారు. పైలెట్‌గా చేపడుతున్న 177 ఇళ్లను 6 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు,కేంద్రమంత్రి ఇద్దరూ ఓలబ్ధిదారు కుటుంబానికి చెందిన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.భూమి పూజ చేసిన అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ఆప్యాయంగా మాట్లాడి వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం 3లక్షల ఇళ్ల నిర్మాణానికి సూచికగా శిలాఫలకం ఆవిష్కరించి అక్కడికి సమీపంలోనే మొక్కలునాటారు.





# లక్ష కోట్ల ప్రణాళికపై విద్వేషకుడి విషప్రచారం

సకల అనర్థాలకు మూలం ద్వేషం అంటారు. నిండా ద్వేషాన్ని నింపుకొన్న మనిషి విచక్షణకోల్పోయి మంచి చెడుల తారతమ్యాన్ని తెలుసు కోలేదు. శకుని మనస్సులో రగిలిన ద్వేషం కురు వంశం మొత్తాన్ని నాశనం చేసిన చందంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలో రగులుతున్న ద్వేషం వల్ల ఆంధ్రప్రదేశ్ నాశనం అవుతుంది. ఆయన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అతిపెద్ద శత్రువుగా పరిణమించాడు.

రైతుల భవిష్యత్తుపై దూరదృష్టి లేని వారికి అభివృద్ధి ప్రణాళికలు అంకెల గారడీగానే కనిపిస్తాయి. సకల అనర్థాలకు మూలం ద్వేషం అంటారు. రాజకీయాల్లోనూ అదే ద్వేషం విచక్షణను మింగేస్తే రైతులకు ఉపయోగపడే ఆలోచనలు కూడా తప్పుగానే కనిపిస్తాయి. రాయలసీమలో ఉద్యానవన రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు తెచ్చిన రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌పై జగన్ చేసిన విమర్శలు కూడా ఈ కోణంలోనే. రాయలసీమలో ఉద్యానవన రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌పై జగన్ వంటి విద్వేషం నింపుకున్న వారు తప్ప మరొకరు విమర్శలు చెయ్యరు. జగన్ విద్వేషమే ఆయన్ని నాశనం చేస్తుంది. అందుకే 2024 ఎన్నికల్లో తన సొంత జాగీరుగా చెప్పుకున్న రాయలసీమలో దారుణంగా ఓడించారు ప్రజలు. రాయలసీమ ప్రాంత భవిష్యత్తును మార్చగల ప్రణాళికపై నిర్మాణాత్మక సూచనలు చేయాల్సింది పోయి 'లక్ష కోట్లు కాదు. రైతులకు లక్ష మోసాలు' అంటూ ఎద్దేవా చేయడం జగన్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనం? సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన ప్రతిపక్షం..అభివృద్ధి ఆలోచనలనే అపహాస్యం చేస్తే రైతుల ప్రయోజనాలు ఎలా నెరవేరుతాయి? అంకెల గారడీ ఎవరిది? అంకెల గారడీకి అసలు అర్థం తమరే అంటున్నారు ప్రజలు. బడ్జెట్‌లో నిధులు లేవంటూ ఎదురుదాడి చేయడం మీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. మీ హయాంలో సున్నా వడ్డీ రుణాల పథకం రద్దు చేసి, ఇన్పుట్ సబ్సిడీ ఎత్తేసి, ఉచిత పంటల బీమాకు తూట్లు పొడిచి రైతుల్ని రోడ్డున పడేసింది మీరన్న సంగతి రైతులు ఎన్నటికీ మరిచిపోరు. రైతులు ట్యాంకర్ల ద్వారా డబ్బులు పెట్టి నీళ్లు తెచ్చుకునే దుస్థితి తెచ్చింది మీ ప్రభుత్వ వైఫల్యం వల్లే. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించి సీమ పాలిట శాపంగా మార్చింది మీరే. నేడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదం. గత ఐదేళ్లు రాయలసీమను సర్వనాశనం చేసి నేడు నీతులు చెబుతారా? రాయలసీమలో లక్షలాది బోర్లు ఎండిపోవడానికి, హార్టికల్చర్ తోటలు నాశనం కావడానికి ప్రధాన కారణం గత ఐదేళ్ల మీ విధ్వంసకర పాలన కాదా? సీమ సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి మొండిచెయ్యి చూపిన మీరు ఇప్పుడు హార్టికల్చర్ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హార్టికల్చర్ రంగానికి, రాయలసీమ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తుంటే, ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తారా? నాడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు గతంలో మోకాలడ్డి నేడు మొసలి కన్నీరు కార్చడం జగన్‌కే చెల్లుతుంది. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను జీర్ణించుకోలేక నిక్కచ్చ ఆరోపణలు చేస్తున్నారు. మీ హయాంలో రైతుల ఆత్మహత్యలకు చిరునామాగా మారిన రాయ లసీమను కూటమి ప్రభుత్వం గాడిన పెడుతుంటే ఓర్వలేక మళ్లీ పాత డ్రామాలే తెరపైకి తెస్తున్నారు. మీ రోజువారీ అసత్య ప్రచార ఆర్భాటాల డ్రామాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారే తప్ప మీ మాటలను నమ్మే స్థితిలో ఎవరూ లేరు.

**రాయలసీమకు కావాల్సింది పరిహాసం కాదు పరిష్కారం!**

రెండున్నర దశాబ్దాల క్రితం హైదరాబాద్ శివార్లలో కేవలం ఒక భవనంలో ప్రారంభం అయిన ఐటీ పరిశ్రమ త్రివిక్రమావ తారం దాల్చి ఒక సమాంతర ఆర్థిక శక్తిగా ఎదగడమే కాకుండా సైబరాబాద్ అనే మరో నగరాన్నే సృష్టించింది. ఆ విధంగానే మదనపల్లెలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి వ్యవసాయ రంగానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రతిపాదిత ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ)కు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. దీనిని మూడు దశల్లో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది కూటమి ప్రభుత్వం. ఈ ప్రణాళికలో ప్రభుత్వ రంగం నుంచి రూ.40,352 కోట్లు, ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సుమారు రూ.60 వేల కోట్లు సమీకరించాలని ప్రతిపాదించారు. 10 జిల్లాల్లో 201 క్లస్టర్ల ద్వారా 303 మండలాలు, 5,869 గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాలను విస్తరించాలన్నది లక్ష్యం. ఇప్పటికే ఉన్న ఉద్యాన సాగు విస్తీర్ణానికి మరో ఆరు లక్షల హెక్టార్లు జోడించి మొత్తం 14.41 లక్షల హెక్టార్లకు చేర్చాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇవి ప్రభుత్వం ప్రకటించి న లక్ష్యాలు. కానీ అమలులోకి రావాల్సిన ప్రణాళికను ప్రారంభ దశలోనే ఎగతాళి చేయడం జగన్ నీచ సంస్కృతికి పరాకాష్ఠ. జగన్ ప్రశ్నిస్తున్నట్లుగా లక్ష కోట్ల రూపాయలు ఒక్కరోజులో ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసే సొమ్ము కాదు. ఈ ప్రాజెక్టు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు రంగం నుంచి సమీకరించాల్సిన నిధులు కలిసిన దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక. ప్రభుత్వమే ప్రక టించిన వివరాల ప్రకారం ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ ఇందు లో కీలక భాగం. అందువల్ల బడ్జెట్‌లో మొత్తం లక్ష కోట్లు ఒకేసారి కేటాయించలేదని ప్రణాళికను మోసంగా అభివర్ణించడం జగన్‌రెడ్డి దిక్కుమాలిన రాజకీయానికి నిదర్శనం. ప్రజాస్వామ్యం లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షానికి ఉంది. కానీ ప్రశ్నించడం అంటే ప్రతి ప్రణాళికను ముందుగానే మోసంగా ముద్ర వేయడం కాదు. రాయలసీమకు కావాల్సింది పరిహాసం కాదు పరిష్కారం అని మూర్ఖుడు తెలుసుకోవాలి. రాయలసీమలో కరువు తీవ్రత, భూగర్భజలాల కొరత, బోర్లు ఎండిపోవడం, ఉద్యాన పంటలు నీరందక దెబ్బతినడం వంటి సమస్యలు ఉన్నా యి. కానీ కరువు ఉందని చెప్పి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను వ్యతిరేకించడం పరిష్కారమా? కరువు సమస్యకు తక్షణ ఉపశ మనం ఎంత అవసరమో శాశ్వత పరిష్కారాల కోసం సాగునీటి వనరులు, నీటి సంరక్షణ, సూక్ష్మ సేద్యం, పంటల వైవిధ్యీకరణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికత కూడా అంతే అవసరం. తాత్కా లికంగా రైతుకు నీరు అందించడంతో పాటు, భవిష్యత్తులో వర్షా భావాన్ని తట్టుకునే వ్యవసాయ వ్యవస్థను నిర్మించడం బాధ్యత,

**వాటర్‌మ్యాన్ బిరుదుపై జగన్‌కి ఏడుపు!**

అట్లాగే 'వాటర్ మ్యాన్' అనే బిరుదును ఎవరు ఇచ్చారు? పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టుల ద్వారా చంద్రబాబు చేసిన జలసంరక్షణ కృషిని జాతీయ సంస్థలే గుర్తించాయి. వాటర్ మ్యాన్ బిరుదుపై జగన్‌కి ఏడుపు ఎందుకు? చంద్రబాబును వాటర్ మ్యాన్ అని పిలవడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారంటూ జగన్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. ప్రాజెక్టులు పూర్తి చేయడం, కాలువలకు నీరు అందించడం, ఎండిన భూములకు సాగునీరు చేర్చడం, రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించడం నాయకుడి బాధ్యత. ఆ బాధ్యతను నిర్వర్తించే ప్రయత్నాలను హేళన చేయడం జగన్ వంటి మూర్ఖులకే చెల్లుతుంది. వాటర్ మ్యాన్ పేరు విని ప్రజలు నవ్వుతున్నారో లేక పిచ్చి తలకెక్కి నీటి ప్రాజెక్టులపై జగన్ పిచ్చి విమర్శలు విని ప్రజలు నవ్వుతున్నారో తెలుసుకుంటే మంచిది. రాజకీయ ప్రత్యర్థికి మంచి పేరు వస్తే ఓర్వలేక విమర్శించ చడం సులభం. కానీ నీటి విషయంలో రాజకీయాలు చేయడం కంటే నీటిని ప్రజలకు అందించడం గొప్ప విషయం అని తెలుసు కోవాలి. నీటిని సముద్రం పాలు కాకుండా రైతుల పొలాలకు చేర్చడమే అసలైన నాయకత్వం. విమర్శలు చేయడం ప్రతిపక్ష హక్కు. కానీ అభివృద్ధి ప్రయత్నాలను హేళన చేయడం రాజకీయ విజ్ఞత కాదు. రాజకీయ దివాళాకోరు తనం అవుతుంది.

**రాజకీయ ద్వేషంతో అభివృద్ధి అడ్డుపడటం విజ్ఞత కాదు!**

రాయలసీమకు కరువు కొత్త కాదు. వర్షాధార వ్యవసాయం, నీటి కొరత, పంటల ధరల్లో ఒడిదుడుకులు, అప్పుల భారం వంటి సమస్యలు ఆ ప్రాంత రైతులను దశాబ్దాలుగా వెంటాడుతున్నాయి. ఈ సమస్యలకు ఒక్క ప్రకటనతో పరిష్కారం లభించదు. అదే సమయంలో కొత్త ప్రణాళికను రాజకీయ ద్వేషంతో అడ్డుపడితే అభివృద్ధి అవకాశాలపై అనుమానాలు పెరుగుతాయి. జగన్‌కు నిజంగా రైతులపై శ్రద్ధ ఉంటే హార్టికల్చర్ హబ్‌లో ఏ అంశాలు మెరుగుపరచాలో సూచించాలి. ఎండిపోతున్న తోటలకు తక్షణ నీటి సాయం ఎలా అందించాలి? రైతులకు పరిహారం ఎలా ఇవ్వాలి? మార్కెట్ ధరలు పడిపోయినప్పుడు ఏ చర్యలు తీసుకోవాలి? పెట్టుబడులు గ్రామాలకు ఎలా చేరాలి? అనే అంశాలపై నిర్మాణాత్మకంగా సలహాలు ఇవ్వకుండా కేవలం 'లక్ష మోసాలు' వంటి రాజకీయ విమర్శలు రైతుల అవసరాలు తీర్చలేవు. రైతుకు కావాల్సింది పనికిమాలిన విమర్శలు కాదు.. పొలానికి నీరు, పంటకు ధర, పెట్టుబడికి భరోసా, కుటుంబానికి ఆదాయం కావాలి. రాయలసీమ ఉద్యాన హబ్ విజయవంతమైతే దాని ప్రయోజనం రాజకీయ పార్టీలకు కాదు. అక్కడి రైతులకు, యువతకు, వ్యవసాయ అనుబంధ రంగాలకు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం దక్కుతుంది. కావున రైతుల కన్నీటిని రాజకీ య అస్త్రంగా మార్చడం కన్నా రైతుల కన్నీటిని తుడిచే పరిష్కారాల కోసం ప్రయత్నం చెయ్యడం నిజమైన రాజకీయ నాయకుడి బాధ్యత అని మూర్ఖుడు తెలుసుకోవాలి. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ప్రాంతానికి కొత్త ఆర్థిక అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ ఆలోచనను స్వాగతించాల్సింది పోయి..లక్ష కోట్లు కాదు. రైతులకు లక్ష మోసాలు అంటూ విమర్శిస్తావా?

**- నీరుకొండ ప్రసాద్**

# నాగపూర్ చేరుకున్న సేవాసంకల్ప యాత్ర

- **మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బైక్‌రైడర్లు**
- **పాల్గొన్న శాప్, వీఎంఆర్‌డీఏ చైర్మన్లు రవినాయుడు, ప్రణవ్ గోపాల్, తదితరులు**
- **నారా లోకేష్ సంకల్పించిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించిన ఫడ్నవీస్**

నాగపూర్(చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవలను గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు తిరుపతి నుంచి వారణాసికి సేవాసంకల్ప యాత్ర ప్రారంభించిన శాప్ చైర్మన్ రవినాయుడు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఇతర టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ప్రతి నిధులు ఆదివారం మహారాష్ట్రలోని నాగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా నాగపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకునిఆయనను సత్కరించారు. సేవా సంకల్ప యాత్ర గురించి






ఆయనకు వివరించారు. యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ యాత్ర చేస్తున్నామని తెలిపారు. బైక్ యాత్రలో భాగంగా తాము సందర్శించిన ఆధ్యాత్మిక ప్రదేశాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా సేవా సంకల్ప యాత్ర ఫ్లాగ్‌ను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆవిష్కరించారు. నారా లోకేష్ సంకల్పించిన ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ యాత్ర ద్వారా ప్రధాని మోదీకి భగవంతుని ఆశీ ర్వాదం అందుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

# పల్లె పండుగ 3.0తో అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి

## పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం (చైతన్యరథం): పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా రణస్థలం మండలంలోని కొండములగం, జె.ఆర్. పురం, కోటపాలెం గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు, కోటపాలెం పంచాయతీ పరిధిలోని శ్రీ భద్రమహంకాళి ఆలయం వద్ద సుమారుగా 5 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల టీడీపీ ఇన్‌ఛార్జి లంక శ్యామల రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# మర్యాద పూర్వక కలయిక

## సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ సత్కారం

విశాఖపట్టణం (చైతన్యరథం): మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. సేవా సంకల్ప యాత్రలో భాగంగా నాలుగో రోజు నాగపూర్ చేరుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం నాగపూర్‌లోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ కలిసి, ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పురస్కరించుకొని తిరుపతి నుంచి వారణాసి వరకు సేవా సంకల్ప యాత్ర పేరిట బైక్ యాత్ర చేపట్టామని మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కి వివరించారు. బైక్ యాత్రలో భాగంగా ఆధ్యాత్మిక ప్రదేశాల సందర్శన వంటి వాటిని తెలియజేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ బైక్ యాత్ర చేపడుతున్నదేవేంద్ర ఫడ్నవీస్‌ను వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌ను అభినందించారు. దేవేంద్ర ఫడ్నవీస్‌ను వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌తో పాటు శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, ఇతర టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ. 35కే కిలో ఉల్లి కౌంటర్ ప్రారంభం

## పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



విశాఖపట్టణం (చైతన్యరథం): ఆరిలోవ రైతు బజార్‌లో నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఏర్పాటు చేసిన రూ. 35/- కే కిలో ఉల్లిపాయలు ప్రత్యేక కౌంటర్ ను విశాఖపట్నం తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలకు తక్కువ ధరలో నిత్యావసర సరుకులు అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఎన్సీసీఎఫ్ ద్వారా ఈ సబ్సిడీ కౌంటర్‌లను ఏర్పాటు చేసింది. మార్కెట్‌లో కిలో ఉల్లిపాయలు రూ. 50 పైగా ఉన్న తరుణంలో, ఎన్సీసీఎఫ్ ద్వారా రూ. 35 కే అందిస్తూ ఉండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి చర్య తీసుకుంటోందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి రైతు బజారుల&ల్లి ఇలాంటి కౌంటర్లు చాలా అవసరం అన్నారు. ఈ కౌంటర్ ద్వారా ఎంవీపీ కాలనీ, సీతమ్మధార, వెంకోజిపాలెం పరిసర ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడి కిషోర్, డిఎస్ఓ సివిల్ సప్లైస్ భాస్కర్, విశాఖపట్నం అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, మద్దిలరాజశేఖర్, ఒమ్మి అప్పలరా, గాడి సత్యం, కాకి గంగరాజు, ముగాడ రాజారావు, రాగతి అచ్చుతారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెదవాల్తేరు రైతు బజార్‌లో సబ్సిడీ ఉల్లి కౌంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



# వైసీపీ నుంచి టీడీపీలోకి 180 కుటుంబాలు

## కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): వరకవిపూడిలో వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన 180 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. వరకవిపూడి నుంచి అల్లీపురంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసం వరకు భారీగా మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. టీపీ గూడూరు సొసైటీ అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సోమిరెడ్డి కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి 180 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. 25 కుటుంబాలు ఉన్న అరుంధతీయ కాలనీ నుంచి 21 కుటుంబాలు టీడీపీలో చేరడం శుభపరిణామమన్నారు. సన్నారెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ పాత నాయకులు, కార్యకర్తలతో సమానంగా గౌరవించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పింఛన్ మొత్తాన్ని పెంచుతూ వచ్చామని సోమిరెడ్డి పేర్కొన్నారు. 2014లో రూ. 200గా ఉన్న పింఛన్‌ను తొలుత రూ. 1,000కు, అనంతరం రూ. 2,000కు పెంచారని, 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రూ. 4,000కు పెంచారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్, స్త్రీశక్తి, దీపం వంటి పథకాల ద్వారా వివిధ వర్గాలకు ప్రభుత్వం ప్రయోజనాలు అందిస్తోందన్నారు.

ఇరిగేషన్ శాఖ పరిధిలో పనుల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని సోమిరెడ్డి అన్నారు. పని పూర్తయిన తర్వాతే బిల్లులు పెట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారంటూ ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు అవకాశం ఉండదన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూవ్యవహారాల్లో అక్రమాలు జరిగాయని సోమిరెడ్డి ఆరోపించారు. వరకవిపూడి పంచాయతీ పరిధిలో అమాయక రైతుల భూములను కొందరు పెద్దలు కంపెనీలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని ఆయన ఆరోపించారు. గ్రామంలోని చేపల సొసైటీకి వచ్చే ఆదాయం కూడా గతంలో పేదలకు పూర్తిస్థాయిలో చేరలేదని విమర్శించారు. ప్రస్తుతం సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

### ఆత్మీయ స్వాగతం

వైసీపీ పాలనలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, దోపిడీతో విసిగిపోయి ప్రజలు ఆ పార్టీని వీడుతున్నారని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల్లో మార్పు రావడం రాజకీయంగా గమనించదగ్గ పరిణామమన్నారు. టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతున్నానని, పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని చెప్పారు.

టీడీపీలో చేరిన వారిలో చౌకచర్ల శేషారెడ్డి, వేళ్లపాళెం ధ్రువకుమార్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శేషారెడ్డి, దువ్వూరు సుధీర్‌రెడ్డి, తాళ్లూరు తిరుపతి, ఆలూరు వెంకటసుబ్బయ్య, తాళ్లూరు రామ్మూర్తి, రాజయ్య, ఆమారి భాస్కర్, కోవూరు కోటేశ్వరరావు, షేక్ జిలానీ బాషా, షేక్ షఫీ, సుబాని, నడవళ్ల వెంకటేశ్వర్లు, ఆమారి శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు ఉన్నారు.



# దెందులూరులో వైసీపీకి కోలుకోలేని దెబ్బ



దెందులూరు (చైతన్యరథం): దెందులూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై, అహర్నిశలు తన నియోజకవర్గ ప్రజల కోసమే శ్రమించే దెందులూరు శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసంతో దెందులూరు మండలం మసీదుపాడు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఆదివారం మసీదుపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు, మహిళలకు ఆయన స్వయంగా పసుపు కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. అంతకుముందు గ్రామంలోని డాక్టర్ బీఆర్అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే చింతమనేని పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "గతంలో కాంగ్రెస్ పార్టీకి, ఆ తర్వాత వైసీపీకి మసీదుపాడు ఒక కంచుకోటగా ఉండేదని, అలాంటి గ్రామంలో ఎలాంటి ఎన్నికల వాతావరణం లేనప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా కూటమి ప్రభుత్వ అభివృద్ధిని మెచ్చి టీడీపీ జెండా పట్టడం ఎంతో శుభపరిణామమని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి ఇంటి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామంలో గతంలో తారురోడ్డు వేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో మసీదుపాడు నుంచి అలుగులగూడెం మీదుగా మెయిన్ రోడ్డును కలుపుతూ రూపుదిద్దుకునేలా నూతన తారురోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించి, గ్రామానికి సమగ్ర రవాణా సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామంలోని సమస్యలను గుర్తించాలని, మసీదుపాడు రూపురేఖలు మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. చేరిన ప్రతి ఒక్కరి ఆర్థిక, సామాజిక వివరాలు సేకరించి ప్రభుత్వ పథకాల ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికలు రచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి కసుకుర్తి రామకృష్ణ, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ డాక్టర్ పసుమర్తి మధు, గాలాయగూడెం సొసైటీ చైర్మన్ పూజారి వెంకటరత్నం నాయుడు, కో- క్లస్టరు ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, యూనిట్ ఇంచార్జ్ కొయ్యూరి గంగరాజు, కూటమి నాయకులు ఏనుగు. రామక్రిష్ణ, కొడాలి. ఆంజనేయులు, మాగంటి గిరి, వెలివెల నాగరాజు, ఏనుగు ఆచారావు, కొండేటి శ్రీనివాస్, దొండా శ్రీనివాస్, కొండేటి హనుమంత్, తోట రామక్రిష్ణ, డి. బాలగోపాల్, శ్రీధర్ సహా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు నూతనంగా పార్టీలో చేరిన కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బుర్రిపాలెం గ్రామీణ్ 2.0 శంకుస్థాపనలో మన్నవ మోహనకృష్ణ

తెనాలి (చైతన్యరథం): నియోజకవర్గం బుర్రిపాలెంలో పీఎంఏవై గ్రామీణ్ 2.0 పథకం కింద చేపట్టనున్న 3 లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ కూడా పాల్గొన్నారు. రూ. 7,170 కోట్ల వ్యయంతో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీని వినియోగిస్తూ ఈ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికతను వినియోగించి వేగంగా, నాణ్యమైన గృహ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ వినియోగంతో నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి పేదలకు త్వరితగతిన సొంత ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.



## బేస్తవారిపేటలో రూ.4.55 కోట్లతో రహదారులు

### పల్లె పండుగ 3.0 పనులకు ముత్తుముల అశోక్ రెడ్డి శంకుస్థాపన

గిద్దలూరు (చైతన్యరథం): 4.55 కోట్ల రూపాయలతో తారు రోడ్లు, అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బార్లకుంట, బాలేశ్వరపురం, గల్జేరుగుల్ల, చెన్నుపల్లె, పిట్టకాయగుల్ల, వంగపాడు, జె.సి. అగ్రహారం, కె.మల్లపురం, ఒంగోలు హైవే-- సలకలవీడు, మోక్షగుండం, ఖాజీపురం తదితర మార్గాల్లో రహదారి పనులతో పాటు పిట్టకాయగుల్ల, మోక్షగుండం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ, 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారుస్తూ అభివృద్ధిని ప్రతి పల్లెకు చేరుస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతుల పనులు చేపడతామని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బేస్తవారిపేట మండలం ప్రముఖులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర ప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమా, కలెక్టర్ లక్ష్మీశా



విజయవాడ (చైతన్యరథం): సోమనాథ్ దేవాలయంపై దాడి జరిగి 1000 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ట్రైన్‌ను ప్రభుత్వ విప్ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా చేతుల మీదగా విజయవాడ రైల్వే స్టేషన్ నుండి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర" ప్రారంభం జరిగింది. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన పవిత్ర సోమనాథ్ జ్యోతిర్లింగ క్షేత్రానికి విజయవాడ నుంచి 1100 మంది భక్తులు ప్రత్యేక యాత్రకు బయలుదేరారు, సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక యాత్రను నిర్వహించింది. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దేవాలయ పర్యాటకానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను చేపడుతోందని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమనాథ్ క్షేత్రం భారతదేశంలోని అత్యంత పవిత్రమైన జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటని, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన ఈ క్షేత్రాన్ని దర్శించుకునే అవకాశం భక్తులకు కల్పించడం అభినందనీయమన్నారు. విజయవాడ నుంచి బయలుదేరిన 1100 మంది భక్తులు సోమనాథ్ ఆలయంతో పాటు అక్కడి ప్రసిద్ధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. భక్తుల ప్రయాణం, వసతి, దర్శనం తదితర అంశాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టినట్లు బొండా ఉమా తెలిపారు. భక్తులందరూ సోమనాథ్ స్వామివారి దర్శనం చేసుకుని, యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా విజయవాడకు తిరిగి రావాలని ఆ పరమశివుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని అన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శనతో ప్రజల్లో భక్తిభావంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై మరింత అవగాహన పెరుగుతుందని, రాష్ట్రంలో టెంపుల్ టూరిజాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపునివ్వాలని ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బొండా తెలిపారు.



తాడువాయి పంచాయతీలో జరిగినదపల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం మండలంలో తాడువాయి, ఏ పోలవరం, చిన్నవారిగూడెం, అక్కంపేట పట్టెన్నపాలెం గ్రామాల్లో సుమారు 2 కోట్ల విలువైన సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ చొరవతో రూ.4,21,700/- లక్షల సీఎంఆర్‌ఎఫ్ సాయం

## ఈమని పద్మవతికి చెక్కు అందచేసిన అరవపల్లి శ్రీనివాస్

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రాతూరు గ్రామానికి చెందిన ఈమని పద్మావతికి ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి మంజూరైన రూ. 4,21,700/- లక్షల రూ..సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం సాయంత్రం టీడీపీ ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ అందజేశారు. అనారోగ్య పరిస్థితుల్లో వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులను భరించేందుకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందడంపట్ల బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తన వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచిరూ. 4,21,700/-: లక్షల సిఎంఆర్ ఎఫ్ చెక్కు మంజూరు చేయించడంలోచొరవ చూపిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, అరవపల్లి శ్రీనివాస్‌కు ఈమని పద్మావతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రాతూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షులు పాటిబండ్ల వంశీ,ఆర్ ఎంపి డాక్టర్ చంద్ర శేఖర్, పాటి బండ్ల గణేష్,పాటిబండ్ల వీరయ్య,రాచర్ల బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డీసీఎం ప్రొద్దుటూరు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రొద్దుటూరు (చైతన్యరథం): ఈ నెల 5న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కళ్యాణ్ ప్రొద్దుటూరులో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, సవిత తో కలిసి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభా వేదికను, వీఐపీ, ప్రజా వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్, భద్రత, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.





# యనమలకుదురుకు మహర్దశ



## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురు,తాడిగడప గ్రామాల్లో నావీ పథకం కింద రూ. 11.8 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ యనమలకుదురు గ్రామంలో సుమారు రూ. 7.50 కోట్లతో 23 సిమెంట్ రోడ్లు తాడిగడప గ్రామంలో సుమారు రూ. 3.80 కోట్లతో 7 సిమెంట్ రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు, మున్సిపాలిటీ పరిధిలో మిగిలి ఉన్న మట్టి రోడ్లను దశలవారీగా సిమెంట్ రోడ్లుగా మార్చే లక్ష్యంతో పనులు చేపడుతున్నామని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండున్నరేళ్లలో తాడిగడప మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు.

### యనమలకుదురు మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

అధిక జనసాంద్రత కలిగిన యనమలకుదురులో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపడుతున్నట్లు

ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు, సుమారు 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు పాతబడిపోవడంతో పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా సుమారు రూ. 150 కోట్లతో కొత్త పైప్‌లైన్లు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి కృష్ణా నది జలాలను ప్రజలకు అందించే భారీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు వెల్లడించారు, దీనికి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే ప్రభుత్వానికి చేరిందని,త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు, రాబోయే రెండున్నర సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేసి యనమలకుదురు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. శాశ్వత మంచినీటి ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కృష్ణా నది నుంచి మూడు బోర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి యనమలకుదురు కొండపై ఉన్న ప్రధాన వాటర్ ట్యాంకుకు అనుసంధానం చేసేందుకు సుమారు రూ. 1.25 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైతే ఈ పైప్‌లైన్‌ను ఇతర ట్యాంకులకు కూడా విస్తరించి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### డ్రైనేజీ వ్యవస్థకు అదనంగా రూ.50 కోట్లు

తాడిగడప మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అదనంగా రూ. 50 కోట్ల నిధులను తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు, అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చోట్ల డ్రైనేజీ పనులు చేపడతామని,వీటిలో ఎక్కువ భాగం రాబోయే ఏడాది నుంచి ఏడాదిన్నరలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనూ యనమలకుదురు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు బోడే ప్రసాద్ తెలిపారు, ప్రభుత్వ నిధుల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్థానికుల సహకారంతో సుమారు 75, 80 రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

డొంక రోడ్లు,శివపార్వతినగర్ వంటి ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితుల నుంచి రోడ్లు,డ్రైనేజీ వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### యనమలకుదురు వంతెన పూర్తి

యనమలకుదురు వంతెన పనులు గతంలో 80, 90 శాతం పూర్తయినప్పటికీ మిగిలిన పనులు పూర్తి కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మిగిలిన పనులను పూర్తి చేసి వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు,వంతెన అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభించిందన్నారు.

### యనమలకుదురు, తాడిగడప ప్రధాన రహదారికి కొత్త రూపు

యనమలకుదురు నుంచి తాడిగడప వరకు ఉన్న ప్రధాన రహదారిని 7 మీటర్ల వెడల్పుతో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసే పనులకు కూడా శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు, రాబోయే రోజుల్లో ప్రాంతంలోని ప్రధాన రహదారులన్నింటినీ మరింత వెడల్పుగా, నాణ్యమైన రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.రోడ్లు,డ్రైనేజీ,మంచినీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల సహకారం ఉంటే రాబోయే పది నుంచి పన్నెండు సంవత్సరాల్లో తాడిగడప మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. కృష్ణా నది పక్కనే ఉన్నప్పటికీ అధిక టీడీఎస్ ఉన్న నీటిని ప్రజలు తాగాల్సిన పరిస్థితి ఉండకూడదని, స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని బోడే ప్రసాద్ గారు స్పష్టం చేశారు రూ. 150 కోట్ల శాశ్వత మంచినీటి ప్రాజెక్టు ప్రారంభమయ్యే వరకు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక నీటి సరఫరా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# బీసీల అభివృద్ధికి అండగా టీడీపీ

## రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ నిబద్ధతతో కూడిన నిర్ణయమని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నెం.105, 1065 జారీ చేసిందని గుర్తు చేశారు. అయితే వైసీపీ నేతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగకూడదనే ఉద్దేశంతోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై న్యాయస్థానం తీర్పు వెలువడినప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా బీసీలకు అన్యాయం చేశారని అన్నారు. గతంలో రిజర్వేషన్లు తగ్గడం వల్ల స్థానిక సంస్థల్లో సుమారు 16,800 మంది బీసీలు తమ రాజకీయ పదవులను కోల్పోయారని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా బీసీలకు పదవులు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగేలా హైకోర్టు తీర్పును గౌరవిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. న్యాయపరంగా అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మా సంకల్పం మారదని, బీసీలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడుతామని సుగవాసి ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. అన్ని వర్గాల హక్కులను కాపాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం దక్కకుండా చేయాలనే వైసీపీ రాజకీయ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం కాకుండా, వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. 34 శాతం రిజర్వేషన్లతోనే బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. నాలుగు దశాబ్దాల క్రితమే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, 1987లో 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర టీడీపీకి ఉందని గుర్తుచేశారు. బీసీల రాజకీయ సాధికారత అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల్లోనే అంతర్భాగమని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంటుందని, స్థానిక సంస్థల్లో బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు.



బద్వేలులో టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణరెడ్డి మండల పరిశీలకులతో సమావేశమైన ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు / కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

# గార్మీ వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని 23వ డివిజన్ గొర్రెలదొడ్డి ప్రాంతంలో గార్మీ పండుగ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక దువాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత సామరస్యం, సోదరభావానికి గ్యార్మీ లాంటి పండుగలు ప్రతీకగా నిలుస్తాయని, అన్ని వర్గాల ప్రజలు శాంతి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# మహనీయుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆహ్వానం!



రాయచోటి (చైతన్యరథం): పట్టణంలో గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు గారిని విగ్రహావిష్కరణ కార్యక్రమ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, వీరుడు వడ్డే ఓబన్న గారి విగ్రహావిష్కరణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన సుగవాసి ప్రసాద్ బాబు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

# 50 ఏళ్ల పొట్టేపాలెం కలుజు కల సాకారం

## 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కేటాయించిన అభివృద్ధి పనుల విలువ అక్షరాల 966 కోట్లకు పైమాటేనని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోనే 3-ఫేస్ కరెంట్ ను వేగవంతంగా పూర్తి చేసిన నియోజకవర్గం నెల్లూరు రూరల్ అని వివరించారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దే దానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కృషి చేస్తాడని చెప్పుకున్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా నిధులు సాధించి నెల్లూరు రూరల్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ద

ఇంతటి అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రకి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి వారి ప్రాంతాల అభివృద్ధికి సహకరించంచాలనిరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు ఎ.ఎమ్.సి. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉలవపాటి ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, టీడీపీ నాయకులు పొన్నాల రామచంద్రా రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కందల హరి యాదవ్, నేరెళ్ల బాలకృష్ణ,ముత్యాల సుబ్రహ్మణ్యం, రియాజ్, ఫిరోజ్, నరసయ్య,, జనని బాబు, జితేంద్ర బాబు, నావాజ్, మల్లి, అలియాజ్, షఫీ, చాంద్ బాషా, నరసింహ ఆచారి, వెంకటరమణ, చింత బాబు, శ్రీనివాసులు రెడ్డి, అశోక్ రెడ్డి, సురేష్ రెడ్డి, సురేష్, అశోక్ రెడ్డి, నావాజ్, మల్లి, వెంకటరమణయ్య, అశోక్, గోపి, శ్రీనాథ్, బాబు, ఎన్. శ్రీనయ్య, ఎన్. నరసయ్య, నరసింహ ఆచారి, మల్లయ్య, శివయ్య ఆచారి, ఏం. వెంకటేశ్వర్లు, యు. శివ, వై. అనిల్, షేక్ షఫీ, జయచంద్ర, యు.వెంకటేశ్వర్లు, వెంకయ్య, రాజేంద్ర, రాజేష్, పారా శ్రీనయ్య, మహీంద్ర, చెంచయ్య, వసంత రావు, శివ, ఏడుకొండలు, దొడ్ల, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హార్టికల్చర్ హబ్‌తో అన్ని ప్రాంతాలకూ మేలు

## పల్లె పండుగ 3.0కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని.. ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమం పార్టీలకతీతంగా అందాలన్నదే తమ ఉద్దేశ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ముత్తవకుంట్ల గ్రామం నుండి బోయవాండ్ల కొట్టాల వరకు రూ.1.30 కోట్ల వీబీజీరామ్‌జీ నిధులతో నిర్మించనున్న 2 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్డు పనులకు ఆమె భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు మంజూరు చేసినందుకు బోయవాండ్ల కొట్టాల గ్రామస్తులు ఎమ్మెల్యే సునీతను ఘనంగా సన్మానించారు. పంచాయతీలో వీధిలైట్లు ఇతర మౌలిక వసతుల కల్పన కోసం రూ.6 లక్షల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బోయవాండ్ల కొట్టాల రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలువలను పంపిణీ చేశారు. బోయవాండ్ల కొట్టాల గ్రామంలో కొత్త వాటర్ ప్లాంట్ నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పనులను పూర్తి చేయాలని మరికొన్ని చోట్ల సీసీ రోడ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరగా.. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పల్లె పండుగ 1, 2 విడతల్లో భాగంగా ముత్తవకుంట్ల, తల్లిమడుగుల గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాలను ఇప్పటికే పూర్తి స్థాయిలో నిర్మించామని తెలిపారు. పల్లె పండుగ 3.0 ద్వారా అనేక రోడ్లు, గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటి ముందు రోడ్డు, ప్రతి పల్లెలో డ్రైనేజీ నిర్మించడమే కాకుండా, రైతుల సంక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన హార్టికల్చర్ హబ్ ద్వారా పంటల ఎగుమతులకు వీలుగా రోడ్లు, డ్యామ్‌ల నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో చేపడుతారన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలో అందించబోయే పింఛన్లను ఎలాంటి రాజకీయాలు చూడకుండా అర్హులైన వారందరికీ అందజేస్తామని చెప్పారు. మనం వేసిన రోడ్లకు ఉండే శిలాఫలకాలను ధ్వంసం చేసే రాజకీయ సంస్కృతిని వీడాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు. అభివృద్ధికి ఎప్పుడూ పరిటాల కుటుంబం ముందే ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఆ తర్వాత అందరం కలిసికట్టుగా అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనుల కోసం ఏ పార్టీ వారైనా సరే తమ ఇంటికి వస్తే తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## రూ. 30 వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టులకు సీఎం, డీసీఎం శ్రీకారం

### ప్రొద్దుటూరు సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవితమ్మ

ప్రొద్దుటూరు (చైతన్యరథం): కడప జిల్లా జల జీవన్ మిషన్‌లో భాగంగా రూ.30 వేల కోట్ల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి ప్రాజెక్టుల కల్పనకు 5 వతేదీన ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను, వేదిక నిర్మాణం, ప్రజలకు కల్పించనున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత నాయకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొననున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు తాగునీటి కష్టాలు తీరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపేశ్ రెడ్డి, సత్యనారాయణ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాశ్‌తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ జన్మదిన వేడుకలు



గన్నవరం (చైతన్యరథం): ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు జన్మదిన వేడుకలు గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగాయి. ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై యార్లగడ్డ వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచే ఎమ్మెల్యే కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. యార్లగడ్డ వెంకట్రావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు ఆయనను సత్కరించారు. అనంతరం జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యార్లగడ్డ వెంకట్రావుకు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఎమ్మెల్యే కార్యాలయం సందడిగా మారింది. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారిని యార్లగడ్డ వెంకట్రావు ఆప్యాయంగా పలకరించారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు చూపిన ఆదరణ పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందు జన్మదినం సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు కుటుంబ సమేతంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గాదేవిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ఏర్పాట్ల మధ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుకున్నట్లు చెప్పారు.



## రాయలసీమకు నీళ్లు అందిస్తున్న వాటర్ మ్యాన్ చంద్రబాబు

### అడ్డుకుంటున్న గొడ్డలి మ్యాన్ జగన్ రెడ్డి : టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెస్ బేగ్

గుంటూరు (చైతన్యరథం): రాయలసీమ రైతుల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తుంటే వైసీపీ నేతలు అనవసర ఆరోపణలు చేయడం దురదృష్టకరమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎమ్మెస్‌బేగ్ అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చు చేశారు ? ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారు ? పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారు? అనే విషయాలను జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం రాబోయే మూడేళ్లలో 36 ప్రాధాన్యతాక్రమంలో సాగునీటి ప్రాజెక్టులను సుమారు రూ.35,000 కోట్లతో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హంద్రీ, నీవా, వెలిగొండ, పోలవరం తదితర కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాయలసీమను కేవలం కరువు ప్రాంతంగా కాకుండా దేశంలోనే ప్రముఖ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసి, సాగునీటితో పాటు ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఎగుమతుల ద్వారా రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అని బేగ్ తెలిపారు. రైతులకు కావాల్సింది రాజకీయ ఆరోపణలు కాదు, సాగునీరు కావాలి, రాయలసీమకు కావాల్సింది అడ్డంకులు కాదు, ప్రాజెక్టుల పూర్తిచేయడం, రాయలసీమకు నీళ్లు తెచ్చే ప్రభుత్వానికి అండగా నిలవాలి, నీటి ప్రాజెక్టులను అడ్డుకునే రాజకీయాలకు ప్రజలు చెక్ పెడతారని బేగ్ అన్నారు. నీళ్లు తెచ్చే వాటర్ మ్యాన్ కావాలో, అడ్డుకునే గొడ్డలి మ్యాన్ కావాలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు.

ప్రవాసాంధ్ర
NRI TDP
చైతన్యరథం




# అంబటి దంపతుల దాతృత్వం

### - యూసీఎస్ఎఫ్‌కు రూ.10 కోట్ల శాశ్వత నిధి ప్రకటన
### - భావితరాలకు మార్గదర్శకం అన్న వర్సిటీ ప్రతినిధులు

అమెరికా(కాలిఫోర్నియా): అంబటి దంపతుల దాతృత్వ స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకం అవుతుందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో డీన్ డాక్టర్ జోస్ ఎమ్ భారల్ సాంచేజ్ తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో(యూసీఎస్ఎఫ్)కు డాక్టర్ శ్రీమన్నారాయణ అంబటి, రమ అంబటి దంపతులు మిలియన్ డాలర్ల (సుమారు రూ.10 కోట్లు) విలువైన ఎండోమెంట్ (శాశ్వత నిధి) విరాళాన్ని ప్రకటించారు. అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఫ్రెస్నో పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ విరాళాన్ని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు అందజేశారు. ఈ విరాళం సాన్ జోవాక్విన్ లోయలో వైద్య విద్య, పరిశోధనలను శాశ్వతంగా బలోపేతం చేసే లక్ష్యంతో ఇచ్చారు. సాధారణ గ్రాంట్‌లకు భిన్నంగా ఎండోమెంట్ నిధులు ఎప్పటికీ అయిపోవు. ఈ సందర్భంగా డీన్ సాంచేజ్ మాట్లాడుతూ అంబటి దంపతులు ఇచ్చిన ఈ విరాళం ఎండోమెంట్ ఫండ్ కిందకు వస్తుందని చెప్పారు. ఎండోమెంట్ నిధి శాశ్వత నిధి కింద జమవుతుందని తెలిపారు. దీనిలో ఉన్న 1 మిలియన్ డాలర్లను పెట్టుబడిగా ఉంచి దాని నుంచి వచ్చే వార్షిక ఆదాయాన్ని మాత్రమే ఖర్చు చేస్తారని వివరించారు. ఏటా ఈ నిధి నుంచి విద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు ఉన్న అత్యుత్తమ ప్రతిభ కలిగిన వైద్య విద్యార్థులకు, వారి ఆర్థిక అవసరాలకు సహాయం చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ వైద్యం, అల్ట్రాసౌండ్ టెక్నాలజీ, కుటుంబ వైద్యం వంటి రంగాల్లో వినూత్న పరిశోధనలకు ఈ నిధులు ఉపయోగపడతాయన్నారు. దీనివల్ల భావితరాల వైద్య విద్యార్థుల పరిశోధనలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అంబటి దంపతుల ఈ ఉదారమైన విరాళం యూసీఎస్ఎఫ్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. అంబటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వైద్యులు, పరిశోధకులు. ఆయన సతీమణి రమ కూడా సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటున్నారని సాంచేజ్ తెలిపారు.



**సమాజానికి కొంత ఇవ్వాలనే...**

డాక్టర్ అంబటి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మాతృభూమి భారతదేశం, తాను స్థిరపడిన అమెరికా రెండింటి రుణం తీర్చుకుంటా మన్నారు. 1986 నుంచి అమెరికాలోని యూసీఎస్ఎఫ్‌లో యూరాలజీ క్లినికల్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నానని తెలిపారు. మా కుటుంబం యూఎస్ఏలో 40 ఏళ్లుగా నివసిస్తున్నామని, యూసీ ఎస్ఎఫ్ మాకు గుర్తింపునిచ్చి నేను వైద్యుడిగా స్థిరపడటానికి అవకాశం కల్పించిందన్నారు. నా సతీమణి రమ ప్రోత్సాహంతో మా సంపదలో కొంతభాగాన్ని తిరిగి ఈ సమాజానికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని వివరించారు. ఈ నిధి వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతిభ కలిగిన విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మా తర్వాత కూడా ఈ నిధి భవిష్యత్ తరాలకు కొనసాగుతుందన్నారు. దీని వల్ల ఎంతోమంది వైద్యరంగంలో సేవలందించేందుకు డాక్టర్లు తయారవుతారని ఆశా భావం వ్యక్తం చేశారు.

### శాక్రమెంటో తెలుగు సంఘం, సువిధ ఆధ్వర్యంలో

# తెలుగు సాహిత్య వేదిక

◆ రచ్చబండ చర్చలు, కలగూర గంప పుస్తకాల ఆవిష్కరణ ◆ సిరిమల్లె శత సంచిక పోస్టర్ ఆవిష్కరణ ◆ పాల్గొన్న రచయితలు, ప్రముఖులు








అమెరికా: కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాక్రమెంటో శివారు నగరమైన ఫాల్సమ్ శాక్రమెంటో తెలుగు సంఘం, సువిధ ఇంటర్నేషనల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు సాహిత్య వేదిక కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలుగు సాహిత్య అభిమానులు, రచయితలు, స్థానిక తెలుగు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకట్ నాగం రచించిన రచ్చబండ చర్చలు, కలగూర గంప పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ఈ రెండు పుస్తకాలు సమాజం, జీవన విలువలు, సాంస్కృతిక అంశాలు, అనుభవాలపై రచయిత వెంకట్ నాగం ప్రత్యేక దృష్టిని ప్రతిబింబిస్తాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరిమల్లె పత్రిక సంపాదకులు మధు బుడమగుంట అభిప్రాయపడ్డారు. పుస్తక రచయిత వెంకట్ నాగం మాట్లాడుతూ తన రచనలకు స్ఫూర్తిగా నిలిచిన అంశాలను సోదాహరణంగా వివరించారు. విలువైన సూచనలు చేసి ప్రోత్సహించిన పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, 2025 నుంచి రచ్చబండ చర్చల వ్యాస ధారావాహికలను ప్రోత్సహించిన సిరిమల్లె సంపాదకులకు, ఈ రెండు వ్యాస సంపుటి పుస్తకాలను ప్రచురించిన వంగూరి ఫౌండేషన్ అధినేత వంగూరి చిఫెన్ రాజు, సహ ధర్మచారిణి వాణికి ధన్యవాదాలు తెలిపారు.

**సిరిమల్లె వ్యవస్థాపకులకు సన్మానం**

సిరిమల్లె అంతరాల పత్రిక శత సంచికలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆ పత్రిక వ్యవస్థాపకులు, సంపాదకులు ఉమా, మధు బుడమగుంట దంపతులకు శాక్రమెంటో తెలుగు సంఘం, ఇంటర్నేషనల్ సంస్థ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. తెలుగు భాష, సాహిత్యం అభివృద్ధికి సిరిమల్లె పత్రిక మాధ్యమంగా గత 12 ఏళ్లుగా ఉమా మధు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం సిరిమల్లె పత్రిక శత సంచిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక గత మూడు సంవత్సరాల ఈ వార్షిక పత్రికల సోఫర్‌ను శాక్రమెంటో తెలుగు సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక సాహితీ అభిమానులు రచయిత వెంకట్ నాగం, వాణి దంపతులకు, ఉమా– మధు దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. స్థానిక గోంగూర గ్రూపు నుంచి దివాకర్ శ్రీదేవి సోమంచి, కృష్ణ కిషోర్, అబ్దుల్ షేక్ కమ్మని తెలుగు గీతాలను ఆలపించారు. కృష్ణ కిషోర్, శాంకరి తమ వ్యాఖ్యానంతో సభ ఆసాంతం వీక్షకులను ఆకట్టుకున్నారు. సిరిమల్లె సిరిమల్ శాక్రమెంటో తెలుగు సాహిత్య వేదిక కార్యక్రమం విజయవంతం కావడానికి శాక్రమెంటో తెలుగు సంఘం చైర్మన్ నాగ్ దొండపాటి, అధ్యక్షుడు శ్యాం ఏలేటి, ఉప అధ్యక్షురాలు శాంకరి చీదెళ్ల జాయింట్ సెక్రటరీ శ్రీదేవి ఆళ్ల, సువిధ ఇంటర్నేషనల్ సంస్థ తరపున అధ్యక్షుడు భాస్కర్ వెంపటి, సువిధ బోర్డు సభ్యులు బాలు, పద్మప్రియ, అవినాష్, పలువురు కార్యకర్తలు సహకరించారు. ఫాల్సమ్‌లోని స్థానిక రుచి రెస్టారెంట్ ఈ సాహిత్య సమావేశానికి ఆతిథ్యం అందించింది

## అమెరికాలో తెలుగు యువతి దుర్మరణం

అమెరికా: మిస్సోరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన వివాహిత దారం సుప్రియ (31) మృతిచెందారు. ఉద్యోగ రీత్యా ఆమె మిస్సోరిలో ఉంటున్నారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఆమె ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి ట్రక్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సుప్రియ అక్కడికక్కడే మృతిచెందారు. భారత్‌కు చెందిన మరో యువతికి తీవ్రగాయాలైనట్లు సమాచారం. మృతురాలి భర్త కొదుమూరి రంజిత్, అత్త మామలు కొదుమూరి వెంకటేశ్వర్లు, రాధిక మహబూబాబాద్ పట్టణంలోని వీరభద్ర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు.



## జాంబియాలో తెలంగాణ వాసి మృతి

జాంబియా: బతుకుదెరువు కోసం ఆఫ్రికా ఖండంలోని జాంబియాకు వెళ్లిన నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన జనపాల లింగస్వామి (50) ప్రమాదవశాత్తు మృతిచెందాడు. బోర్ డ్రిల్లింగ్ పనులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. లింగస్వామి కొన్నేళ్లుగా జాంబియాలో బోరింగ్ రిగ్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. అతని కుటుంబం ఉరుమడ్లలోనే ఉంటోంది. లింగస్వామికి ఇద్దరు కుమారులు కాగా, వారిలో ఒకరు గతేడాది మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు.



# విజయవంతంగా తానా పాఠశాల పరీక్షలు

అమెరికా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తిరుపతికి చెందిన పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో తానా పాఠశాల కూచిపూడి, భరత నాట్యం, కర్ణాటక సంగీతం. వీణ వంటి లలిత కళలో వివిధ స్థాయిలలో డిప్లొమా కోర్సులను అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎస్పీఎంవీ అందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా తానా కళాశాల బృందం అమెరికా, కెనడాలోని వివిధ కేంద్రాలలో ఏటా థియరీ, ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం తానా కళాశాల కార్యక్రమానికి మద్దతునిస్తున్న అతిపెద్ద కేంద్రాలలో ఒకటైన అట్లాంటా తన వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించి ఈ కార్యక్రమం మరింత ప్రగతి సాధించడంలో మరో ముఖ్యాంశంగా నిలిచింది. అట్లాంటా ప్రాంతం నుంచి వివిధ కోర్సులు, స్థాయిలకు చెందిన మొత్తం 24 మంది విద్యార్థులు

### ఉపాధ్యాయులకు సన్మానం: అట్లాంటా బృందం కృతజ్ఞతలు




ఈ పరీక్షలకు నేరుగా హాజరయ్యారు. తానా కళాశాల కింద 40 మందికి పైగా విద్యార్థులకు సంగీతం నేర్పిస్తున్న ప్రముఖ కర్ణాటక సంగీత ఉపాధ్యాయురాలు శ్రీవల్లి శ్రీధర్‌ని అట్లాంటా తానా బృందం ఘనంగా సత్కరించింది. విద్యార్థులను తానా కళాశాలలో చురుగ్గా భాగస్వాములను చేస్తున్న నీలిమ గడ్డమణుగు, పుష్యమి గొట్టిపాటి సేవలను బృందం అభినందించింది. పరీక్షలు విజయవంతంగా పూర్తి కావడానికి సహాయపడిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, తానా కళాశాల నిర్వహణ కమిటీ సభ్యులకు అట్లాంటా బృందం కృతజ్ఞతలు తెలిపింది. పరీక్షా కేంద్రాన్ని, అవసరమైన సౌకర్యాలను విద్యార్థులకు ఉచితంగా అందించిన మేధా ఎద్యు, మోహిని ముత్యాలకి తానా తరపున ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల తానా కళాశాల చైర్ మాలతి నాగభైరవ, కళాశాల బృందం సభ్యులు స్వరూప్ మాచికంటి, గౌరి కారుమంచి, ఈవీపీ శ్రీనివాస్ లావు, మాజీ ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, ఆర్‌వీపీ శేఖర్ కొల్లు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, విమెన్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ సోహిని అయినాల, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి, చైతన్య కొర్రపాటి, శ్రీనివాస్ ఉప్పు, మురళి బొడ్డు తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## భద్రతాబలగాల చేతికి మూసా!

- పాకిస్థాన్ ఎస్ఎస్‌జీ మాజీ కమాండోగా భావిస్తున్న ఉగ్రవాది
- ఐదేళ్లుగా కొనసాగిన వేటకు తెర.. బద్గామ్‌లో ఎన్‌కౌంటర్



లష్కరే తయ్యిబా (ఎల్ఈటీ) కమాండర్ మహమ్మద్ ఆసిఫ్ అలియాస్ హషీం మూసా అలియాస్ ఆసిఫ్ ఫౌజీని జమ్మూకశ్మీర్‌లో భద్రతాబలగాలు సెప్టెంబర్ 30న హతమార్చాయి. పహల్గాం ఉగ్రదాడిలో కీలక కుట్రధారిగా భారత భద్రతా సంస్థలు భావిస్తున్న మూసా.. పాకిస్థాన్ సైన్యంలోని స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) మాజీ కమాండోగా కూడా పేర్కొనబడ్డాడు. బద్గామ్‌లోని గుర్వత్‌కలాన్–ఖాన్‌సాహిబ్ ప్రాంతంలో ఇంటెలిజెన్స్ ఆధారంగా చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో అతడు హతమైనట్టు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే మూసా వేటలో మరో ఆసక్తికర విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. రాజౌరీలో 'ఆపరేషన్ షేరువాలీ' సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మూసాకు తూటా గాయాలైనట్టు అధికారులు తెలిపారు. పూంచ్–రాజౌరీ అడవుల్లో దాక్కున్న సమయంలో వైద్య సాయం అందకపోవడంతో గాయాలపై తేనె పూసుకున్నాడని చెప్పారు. సెప్టెంబర్‌లో అతని సహచరుడు యాసిర్ హతమైన తర్వాత స్వాధీనం చేసుకున్న ఫోన్‌లో మూసా గాయాలకు తేనెతో చికిత్స చేస్తున్న చిత్రాలు లభించాయని అధికారులు తెలిపారు. ఆ ఫొటోలను పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లకు పంపగా.. స్వచ్ఛమైన తేనె ఉపయోగించాలని సూచించినట్టు వెల్లడించారు.

మూసా 2022 తర్వాత జమ్మూకశ్మీర్‌లో చురుకుగా ఉన్న నలుగురు సభ్యుల ఎల్ఈటీ గ్రూప్‌లో చివరి సభ్యుడని కేంద్ర హోంశాఖ తెలిపింది. హలాన్, కాండీ, డేరా కి గలి, షాహ్‌సితార్, శివ్‌ఖోరి, గగన్‌గిర్, బూటాపత్రి, బైసరన్ దాడులతో ఈ గ్రూప్‌కు సంబంధం ఉన్నట్టు పేర్కొంది. 2025 పహల్గాం దాడిలో 26 మంది మరణించిన ఘటనలోనూ మూసా కీలక పాత్ర పోషించినట్టు అధికారులు ఆరోపించారు. అతడి హతంతో ఈ గ్రూప్‌లోని నలుగురూ భద్రతాబలగాల ఆపరేషన్లలో హతమైనట్టు కేంద్రం వెల్లడించింది.

## వాళ్లకు ఓటేయడమంటే.. మహిళలను అవమానించవారికి మద్దతివ్వడమే

**ఎన్నికల ప్రచార సభలో తమిళనాడు సీఎం విజయ్**

టీవీకే ఎమ్మెల్యే అభ్యర్థిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌పై తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ మరోసారి నిప్పులు చెరిగారు. త్వరలో ఉప ఎన్నికలు జరగనున్న ధారాపురం నియోజకవర్గ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి సత్యభామకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సత్యభామపై స్టాలిన్ చేసిన కామెంట్ల గురించి సీఎం విజయ్ ప్రస్తావించారు. ఒక మహిళను కించపరిచేలా స్టాలిన్ మాట్లాడారని విమర్శించారు. డీఎంకే, దాని మిత్రపక్ష పార్టీలకు ఓటు వేయడమంటే మహిళలను అవమానించే వారికి మద్దతు ఇవ్వడమేనని అన్నారు. ఈ విషయం తాను ముందే చెప్పానని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తాను ఆ మాట అనలేదని, మొన్న ఏం జరిగిందో ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. మా సోదరి సత్యభామ గురించి స్టాలిన్ నీచమైన మాటలు మాట్లాడారని విమర్శించారు. ఆయనే కాదు ఆయన పార్టీకి చెందిన నేతలందరు కూడా ఆయనలాగే బహిరంగ వేదికలపై మహిళల గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తన గురించి ఏం మాట్లాడినా భరిస్తానని, కానీ మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోనని హెచ్చరించారు.



# జంతర్ మంతర్‌లో కలకలం..

- జర్నలిస్టులపై పోలీసుల అనుచిత చర్యలు?..
- ముగ్గురు మహిళా జర్నలిస్టుల ఫిర్యాదులు క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ
- ఏసీపీ వివేక్ భగత్‌పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్లు
- రాహుల్ గాంధీ ప్రశ్నలు.. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆందోళన



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొనసాగుతున్న ఆందోళనలు ఉద్రిక్తంగా మారాయి. శనివారం నిరసనలను కవర్ చేస్తున్న ముగ్గురు మహిళా జర్నలిస్టులు.. పోలీసు సిబ్బంది తమతో అనుచితంగా ప్రవర్తించారని, లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. నిరసనకారులను అదుపులోకి తీసుకునే సమయంలో మహిళా పోలీసు సిబ్బంది లేకపోవడాన్ని ప్రశ్నించగా.. ఏసీపీ వివేక్ భగత్ తమను అసభ్యంగా తాకుతూ వెనక్కి నెట్టారని వారు ఆరోపించారు. ఈ ఫిర్యాదులను నిష్పక్షపాత విచారణ కోసం క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేసినట్టు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏసీపీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసింది.

మరోవైపు సీఈసీకి వ్యతిరేకంగా శనివారం జంతర్ మంతర్‌వైపు వెళ్లేందుకు ప్రయత్నించిన 150 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు కూడా వందలాది మందిని అదుపులోకి తీసుకుని కొన్ని గంటల అనంతరం విడుదల చేశారు.

నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ నిరసనలు కొనసాగుతుండటంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మహిళా జర్నలిస్టుల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖ పరిధిలో ఉన్నందున హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని కోరారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే అక్టోబర్ 10న భారీ నిరసన చేపడతామని సీజేపీ ప్రకటించింది.

# తేజస్ జాప్యం.. వాయుసేనకు నష్టం

- 29కి పడిపోయిన ఫైటర్ స్క్వాడ్రన్లు
- ఏటా 40 జెట్లు కావాలి.. ఎయిర్ చీఫ్ హెచ్చరిక
- చైనా-పాక్ ఐదోతరం యుద్ధవిమానాల సహకారంపై ఆందోళన



యుద్ధ విమానాల స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో దేశీయ తేజస్ యుద్ధవిమానాల అందజేతలో జరుగుతున్న జాప్యం భారత వాయుసేనకు నష్టం కలిగిస్తోందని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న కొన్నేళ్లలో వాయుసేనకు ఏటా కనీసం "36 నుంచి 40 ఫైటర్ జెట్లు" అవసరమని ఆయన తెలిపారు. ప్రస్తుతం 42 స్క్వాడ్రన్లకు అనుమతి ఉండగా.. వాస్తవంగా 29 స్క్వాడ్రన్లే ఉన్నాయని వెల్లడించారు.

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) నుంచి తేజస్ ఎంకె -1ఏ విమానాల సరఫరాలో జాప్యంపై స్పందించిన అమర్ ప్రీత్ సింగ్.. "ఇది మనకు నష్టం కలిగిస్తోంది" అని వ్యాఖ్యానించారు. 2021లో రూ.48 వేల కోట్లతో 83 తేజస్ విమానాల కోసం ఒప్పందం కుదిరింది. 2024 మార్చి నుంచే తొలి విమానాల సరఫరా ప్రారంభం కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు ఒక్క విమానం కూడా వాయుసేనకు అందలేదు. అయితే ఈ ఏడాదిలో 10 విమానాలను అందించేందుకు హెచ్ఏఎల్ ప్రయత్నిస్తోందని, ఇప్పటికే 24 ఎయిర్‌ఫ్రేమ్‌లు సిద్ధంగా ఉన్నాయని తాజా సమాచారం.

తేజస్ ఎంకె -1ఏతో పాటు ఎంకె-2, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్, మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఆమ్కా) ప్రాజెక్టులపై వాయుసేన ఆశలు పెట్టుకుంది. మరోవైపు చైనా సాయంతో పాకిస్తాన్ ఐదోతరం యుద్ధవిమానాల దిశగా సాగుతున్న పరిణామాలు ఆందోళనకరమని ఎయిర్ చీఫ్ అన్నారు. అయితే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనే సామర్థ్యం వాయుసేనకు ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్ యుద్ధాలకు "కృత్రిమ మేధ ఆధారిత సామర్థ్యాలను" మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# హనీట్రాప్‌లో ఐఎన్ఎస్ ఆఫీసర్

**పాక్‌కు రక్షణశాఖ సమాచారం అందజేత.. అరెస్ట్**

హనీట్రాప్‌లో చిక్కుకుని.. భారత రక్షణ శాఖకు చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు అందజేసిన ఇండియన్ నేవీ అధికారిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నేవీ అధికారి పేరు ప్రదీప్ ముఖర్జీ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వాడు. విశాఖపట్నంలోని ఈస్టర్న్ నావల్ కమాండ్‌లో నావికుడిగా పని చేస్తున్నాడు. అతడు కోయంబత్తూర్‌లోని ఐఎన్ఎస్ అగ్రానిలో ఒక కోర్సుకు సంబంధించి శిక్షణ తీసుకుంటుండగా పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. బెంగాల్‌కు చెందిన ప్రదీప్ 2014లో ఇండియన్ నేవీకి ఎంపికయ్యాడు. కొన్ని నెలలుగా అతడు హనీట్రాప్‌లో చిక్కుకున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఒక మహిళతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. ఆ మహిళ పాకిస్తాన్ రహస్య ఏజెంట్. ఆమెతో పరిచయం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా భారత నేవీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆమెకు చేరవేస్తూ వచ్చాడు. నౌకల కదలికలు, నౌకల వివరాలు, వాటి పనితీరు, కార్యనిర్వహణ వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాడు. కొంతకాలంగా అతడి కదలికలపై ఏపీ పోలీసులకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) నిఘా పెట్టింది. ఈ విభాగం తీవ్రవాదంతోపాటు సరిహద్దుల్లో ఉగ్రవాదం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తుంది. అతడి గురించి తగిన సమాచారం అందడంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఇంతకుముందు లాన్స్ నాయక్ ఆదర్శ్ కుమార్ అనే ఇండియన్ నేవీ అధికారి కూడా ఇలాగే అరెస్టైన సంగతి తెలిసిందే. అతడు కూడా భారత నేవీకి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్ ఐఎస్ఐకి అందించడంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు.



# భారత ఫార్మా ప్లాంట్‌పై రష్యా డ్రోన్ దాడి..

## ఒకరి మృతి.. రూ.400 కోట్ల నష్టం



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లకు పైగా కొనసాగుతున్న వేళ.. ఉక్రెయిన్‌లోని భారతీయ మూలాలున్న ఫార్మా సంస్థకు చెందిన ప్లాంట్‌పై రష్యా డ్రోన్లతో భారీ దాడి జరిపింది. సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ఫార్మా ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడిలో ఒకరు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దాడి ధాటికి ప్లాంట్ ప్రధాన నిర్మాణం దాదాపు పూర్తిగా ధ్వంసమైంది. ఘటన అనంతరం భారీగా పొగ కమ్ముకున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం దాడితో కుసుమ్ గ్రూప్‌నకు సుమారు రూ.400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. తుది నష్టం, ప్రాణనష్టంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

### యుద్ధంలోనూ కొనసాగిన కార్యకలాపాలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి సుమీ ప్లాంట్ కార్యకలాపాలను కొనసాగిస్తూ వచ్చింది. తాజా దాడితో అక్కడ ఉత్పత్తి కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారతీయుడు రాజీవ్ గుప్తా నేతృత్వంలోని కుసుమ్ గ్రూప్ 1994లో భారత్ నుంచి ఉక్రెయిన్‌కు ఔషధాలను ఎగుమతి చేసే డిస్ట్రిబ్యూటర్‌గా ప్రారంభమైంది. అనంతరం సొంత బ్రాండ్లను అభివృద్ధి చేసి, 2009లో సుమీలో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. కుసుమ్ గ్రూప్ 50కిపైగా ఔషధ ఉత్పత్తులను తయారు చేస్తూ.. ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ సహా తొమ్మిదికిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్‌పై రష్యా షాహెద్ తరహా డ్రోన్లతో దాడులను కొనసాగిస్తోంది. వేగంగా దూసుకొచ్చే ఈ డ్రోన్లను అడ్డుకోవడం ఉక్రెయిన్ వైమానిక రక్షణ వ్యవస్థకు సవాలుగా మారింది.

# ప్రార్థన పేరుతో వెనక్కి వెళ్లి.. గొడ్డలితో దాడి!



- ఫ్లైదుబాయ్ కాక్‌పిట్‌లో భారత పైలట్‌పై దాడి వెనుక ఉగ్ర కోణం?
- నిందితుడి గతంపై లోతుగా దర్యాప్తు

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో భారతీయ పైలట్‌పై కో-పైలట్ దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. కాక్‌పిట్‌లోనే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే గొడ్డలితో దాడి చేయడం, అనంతరం విమానాన్ని తన నియంత్రణలోకి తీసుకునేందుకు ప్రయత్నించడం ఈ ఘటన తీవ్రతను తెలియజేస్తోంది. గాయపడినప్పటికీ కెప్టెన్ స్మిత్ మచ్చర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం, కాక్‌పిట్ తలుపులు తెరవడంతో ప్రయాణికులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడం ద్వారా పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం ఈ ఘటనపై యూఏఈ అధికారులు ఉగ్ర కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రార్థన కోసం వెనక్కి వెళ్లి..

విమాన ప్రయాణం సాధారణంగానే సాగుతున్న సమయంలో కో-పైలట్ ప్రార్థన చేసుకుంటానని చెప్పి తన సీటు నుంచి వెనక్కి వెళ్లినట్లు కెప్టెన్ మచ్చర్ వెల్లడించారు. ఆ ప్రాంతానికి చెందిన పైలట్లు ప్రయాణ సమయంలో ప్రార్థనలు చేసుకోవడం సాధారణమే కావడంతో తాను ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. అయితే కొన్ని నిమిషాల్లోనే పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. కో-పైలట్ వెనుక నుంచి తనపై దాడి చేసినట్లు మచ్చర్ గుర్తు చేసుకున్నారు. కాక్‌పిట్‌లో ఉండే అత్యవసర గొడ్డలితో తన తలపై దాడి చేసినట్లు చెప్పారు. దాడి జరిగిన వెంటనే అప్రమత్తమైన ఆయన కాక్‌పిట్ తలుపు తెరిచి బయట ఉన్నవారి సాయం కోరేందుకు ప్రయత్నించారు. అయితే నిందితుడు తలుపును తిరిగి మూసివేసి ఆయనను అడ్డుకున్నాడు. అయినా ప్రయాణికులను కాపాడాలనే ఉద్దేశంతో మచ్చర్ మరోసారి బలం కూడదీసుకుని కాక్‌పిట్ తలుపు తెరిచారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి ప్రవేశించి కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని సురక్షితంగా సౌదీ అరేబియాలోని టబుక్‌లో ల్యాండ్ చేశారు.

### విమానాన్ని స్వాధీనం చేసుకునేందుకేనా?

ఈ ఘటనపై దర్యాప్తులో ప్రధానంగా పరిశీలిస్తున్న అంశం ఇదే. పైలట్‌పై దాడి చేసిన కో-పైలట్ లక్ష్యం కేవలం మచ్చర్‌ను గాయపరచడమేనా? లేక విమానాన్ని పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకునేందుకే దాడి చేశాడా? యూఏఈ అటార్నీ జనరల్ హమద్ సైఫ్ అల్ శంశీ ప్రకారం.. కో-పైలట్ క్రాష్ యాక్స్‌తో కెప్టెన్‌పై దాడి చేసి విమాన నియంత్రణను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో ఘటనను ఉగ్రవాద చర్యకు సంబంధించిన కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దాడికి ముందే ఏదైనా ప్రణాళిక రూపొందించుకున్నాడా? మరెవరైనా అతడికి సహకరించారా? అన్నది కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

### ఎవరీ హమామ్ అల్-హమ్మామీ?

దాడికి పాల్పడిన కో-పైలట్‌గా గుర్తించిన వ్యక్తి 29 ఏళ్ల ఒమానీ జాతీయుడు హమామ్ అల్-హమ్మామీ. యూఏఈలో జన్మించిన అతడు ఒమన్, సిరియా, మొరాకోతో పాటు ఆస్ట్రేలియాలోనూ కొంతకాలం నివసించినట్లు సమాచారం. అతడి గత విమానయాన కెరీర్ ఇప్పుడు దర్యాప్తులో కీలకంగా మారింది. హమామ్ గతంలో ఒమన్ ఎయిర్‌లో కో-పైలట్‌గా పనిచేశాడు. అయితే అతడిలో తీవ్రవాద భావజాలానికి సంబంధించిన అనుమానాలు తలెత్తడంతో 2024లో విమానం నడిపే బాధ్యతల నుంచి తప్పించి ఇతర విధుల్లోకి మార్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ తర్వాత మొరాకోకు చెందిన రాయల్ ఎయిర్ మారోక్‌లో పనిచేసి, 2026లో ఫ్లైదుబాయ్‌లో చేరినట్లు సమాచారం. ఇదే ఇప్పుడు దర్యాప్తు సంస్థలకు కీలక ప్రశ్నగా మారింది.

### 'విమానాన్ని కూల్చేయాలనుకున్నా'

ఫ్లైదుబాయ్ విమానాన్ని హైజాక్ చేయడానికి యత్నించాడని అనుమానిస్తున్న కో పైలట్ హమామ్ అల్-హమ్మామీ తన నేరాన్ని అంగీకరించాడు.



విమానాన్ని కూల్చివేయాలని అనుకున్నానని.. పథకం ప్రకారమే కెప్టెన్ స్మిత్ మచ్చర్ దృష్టి మళ్లించి, దాడి చేశానని విచారణలో పేర్కొన్నాడు. తనకు మరణమంటే భయం లేదంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఈ కుట్ర వెనుక ఎవరున్నారనే విషయం మాత్రం వెల్లడించలేదు. అతడికి అంతర్జాతీయ ఉగ్ర ముఠాలతోగానీ, ఇరాన్‌తోగానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే విషయంపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# 90 ఏళ్ల వయసులోనూ బాడీబిల్డింగ్ ఛాంపియన్!

- భార్య కోసం మళ్లీ మొదలుపెట్టి..
- 19వ జాతీయ టైటిల్ గెలిచిన జపాన్ వృద్ధుడు

ఇప్పటి యువతలో చాలామంది 30 ఏళ్లకే శారీరక సమస్యలతో ఇబ్బందిపడుతుంటే.. జపాన్‌కు చెందిన తోషిసుకె కనజావా మాత్రం 90 ఏళ్ల వయసులోనూ ఫిట్‌నెస్‌కు సరికొత్త నిర్వచనం చెబుతున్నారు. ఇటీవల 90వ పుట్టినరోజు జరుపుకున్న ఆయన.. మరుసటి రోజే బాడీబిల్డింగ్‌లో 19వ జాతీయ టైటిల్‌ను గెలుచుకున్నారు. 'ఆల్ జపాన్ మాస్టర్స్ ఫిట్‌నెస్ ఛాంపియన్‌షిప్'లో 85 ఏళ్లు పైబడిన విభాగంలో ఈ ఘనత సాధించారు. కనజావా ఇప్పటికీ క్రమం తప్పకుండా జిమ్‌లో వ్యాయామం చేస్తూ బరువులు ఎత్తుతున్నారు. ఫిట్‌నెస్‌తోపాటు ఆహార నియమాల విషయంలోనూ ఆయన ఎంతో క్రమశిక్షణ పాటిస్తున్నారు. 50 ఏళ్ల వయసులో బాడీబిల్డింగ్‌కు తిరిగి వచ్చిన తర్వాత పూర్తిగా శాకాహారిగా మారినట్టు తెలిపారు. మాంసం, చేపలను తీసుకోవడం మానేసి.. సోయాతో తయారు చేసే నాటో, మిసో సూప్, ప్రొటీన్ సప్లిమెంట్లను ఆహారంలో భాగం చేసుకున్నారు. మధ్యాహ్నం, రాత్రి భోజనంలో బ్రౌన్ రైస్‌తో పాటు ఫ్యూరికేక్ తీసుకుంటానని చెప్పారు. నాటో, మిసోవంటి పులియబెట్టిన ఆహారాలు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అయితే కనజావా ఫిట్‌నెస్ ప్రయాణం వెనుక ఓ భావోద్వేగ కారణం ఉంది. 34 ఏళ్ల వయసులో బాడీబిల్డింగ్‌కు గుడ్‌బై చెప్పిన ఆయన.. 16 ఏళ్ల విరామం తర్వాత అనారోగ్యంతో ఉన్న తన భార్యను ఉత్సాహపరిచేందుకు మళ్లీ పోటీల్లోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వెనక్కి తిరిగి చూడకుండా కొనసాగుతూ.. 90 ఏళ్ల వయసులోనూ జాతీయ స్థాయిలో విజేతగా నిలిచారు.

# ఆ విమానం ల్యాండింగ్ వండరే!

## విరిగిపోయిన రడ్డర్‌తో తీవ్ర ప్రమాదం

ఫ్లైదుబాయ్ విమానం'ఎఫ్‌జెడ్1073' ల్యాండ్ కావడం ఏవియేషన్ అద్భుతం. దీనిలోని కోపైలట్ హమామ్ అల్-హమ్మామీ.. కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై 'క్రాష్ యాక్స్'తో విచక్షణ రహితంగా దాడి చేయడంతో విమానం అసాధారణ స్థాయిలో అదుపుతప్పినట్టు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా విశ్లేషణలో తేలింది.ఒక దశలో దాదాపు నిటారుగా విమానం భూమి దిశగా దూసుకొచ్చినట్టు తేలింది.తర్వాత విమానం తిరిగి అదుపులోకి వచ్చినా.. భౌతికంగా దెబ్బతినడంతో.. ల్యాండింగ్ సవాలుగా మారిందని అమెరికా మీడియా సంస్థ ఒకకథనంలో వెల్లడించింది.ఫ్లైదుబాయ్'ఎఫ్‌జెడ్ 1073' .. బోయింగ్ 737మ్యాక్స్ శ్రేణికి చెందిన భారీ విమానం. ఇది అత్యధికంగా మ్యాక్ 0.82వేగాన్ని మాత్రమే తట్టుకోగలదు. ఇంతకుమించిన వేగంతో ప్రయాణిస్తే విమానం భౌతికంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ విమానం దాడి సమయంలో.. 0.96మ్యాక్ వేగంతో (దాదాపు 1 మ్యాక్ అంటే శబ్ద వేగానికి సమానంగా) భూమి దిశగా రావడం మొదలుపెట్టిందని 'ఫ్లైట్‌రాడార్24' డేటా వెల్లడించింది. ఈ వేగం ఇంకా ఎక్కువే ఉన్నట్టు తెలుస్తోంది. బ్లాక్‌బాక్స్ వివరాలువస్తే.. కచ్చితమైన వేగం తెలుస్తుంది.

### 92 సెకన్లలో 17,000 అడుగు ఎత్తు తగ్గి..

విమానం కిందకు పడిపోయే సమయంలో కొన్ని రెట్ల జీఫోర్స్ (గురుత్వాకర్షణ శక్తి)కి లోనైంది. ఫలితంగా విమానం దిశను మార్చుకునేందుకు వినియోగించే రడ్డర్ దెబ్బతింది. విమానం ముక్కుభాగం.. సాధారణంగా ల్యాండింగ్ సమయంలో 3 డిగ్రీల కోణంలో కిందకు దిగుతుంది. కానీ, ఫ్లైదుబాయ్ 'ఎఫ్‌జెడ్1073' మాత్రం అక్టోబర్ 1న 39 డిగ్రీల కోణంలో భూమి దిశగా దూసుకెళ్లింది. కేవలం 92 సెకన్లలో 17,000 అడుగుల కిందకు పడిపోయింది. ఆ సమయంలో విమానం బాడీపై సాధారణ జీఫోర్స్ కంటే మూడురెట్లు అదనంగా పడింది. సాధారణంగా 737మ్యాక్స్ రకం విమానం 2.5పాజిటివ్ జీఫోర్స్ మాత్రమే అత్యధికంగా తట్టుకోగలదు. ఏ కమర్షియల్ ఫ్లైట్ అయినా ఇంతే. విమానం దిశమార్చుకోవాలంటే అత్యధికంగా 230నాట్స్ వరకు వేగంలో మాత్రమే సాధ్యం. కానీ, విమానం 0.96మ్యాక్ వేగంలోకి వెళ్లడంతో దానిని సాధారణస్థితికి తీసుకురావడం కూడా సవాలే.

### అదుపులోకి వచ్చినా.. డ్యామేజీ తప్పలేదు

విమానంలో ఉన్న డెడెడ్ పైలట్స్ (విధులు ముగించుకొని.. లేదా వేరేచోట్ల విధులకు వెళుతున్నవారు) కంట్రోల్స్‌ను అదుపు చేసినా.. దాని తోక వద్ద రడ్డర్ దెబ్బతింది. వీరు సౌదీలోని తబుక్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగుకు వెళుతున్న సమయంలో కూడా.. హఠాత్తుగా 500 అడుగుల ఎత్తు తగ్గిపోవడం వంటి ఘటనలు చోటు చేసుకొన్నాయి.

# నగోయాలో తెర.. దోహా వైపు చూపు

## పతకాల పంటలో భారత్ నాలుగో స్థానం







**ఐచి- నగోయా ఆసియా క్రీడలకు ఘనంగా ముగింపు పలికింది. 85 పతకాలతో భారత్‌కు నాలుగో స్థానం దక్కింది. భారత పతాకధారిగా నీరూ దాండా ఒక్కరే వ్యవహరించారు. 2030లో ఆతిథ్యానికి ఖతార్‌కు లాంఛనంగా అధికారిక పత్రం బదిలీ అయ్యింది.**

దాదాపు పదిహేను రోజులపాటు క్రీడాభిమానులను అలరించిన ఆసియా క్రీడల సంబరం ఆదివారం ఘనంగా ముగిసింది. జపాన్‌లోని నగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన ముగింపు వేడుకకు జపాన్ యువరాజు, యువరాణి అకిషినో హాజరయ్యారు. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) అధ్యక్షుడు షేక్ జోవాన్ బిన్ హమద్ అల్ థానీ క్రీడలు ముగిసినట్టు అధికారికంగా ప్రకటించారు. తర్వాత క్రీడల ఆతిథ్య హక్కులను జపాన్ నుంచి ఖతార్‌కు లాంఛనంగా బదిలీ చేశారు. ఆసియా క్రీడల జెండాను జోవాన్ ఖతార్ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్‌కు అందజేశారు. దీంతో తదుపరి ఆసియా క్రీడలకు దోహా వేదిక కానుంది. ఇది 2030లో జరగనుంది.

### ఆమె ఒక్కరే..

సాధారణంగా క్రీడల ఆరంభ, ముగింపు వేడుకల్లో ప్రతి దేశం నుంచి ఇద్దరు పతాకధారులు ఉంటారు. ఒకరు పురుష అథ్లెట్, మరొకరు మహిళా అథ్లెట్. కానీ ఈసారి ముగింపు వేడుకల్లో భారత్‌నుంచి ఒక్కరే హాజరు కావడం గమనార్హం. ఆ గౌరవం ట్రాప్ షూటర్ నీరూ దాండాకు దక్కింది. ఈ క్రీడల్లో ఆమె రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించి భారత్ తరఫున అత్యంత విజయవంతమైన క్రీడాకారిణుల్లో ఒకరిగా నిలిచారు. పతాకధారిగా ఎంపికవడం ఆమె కృషికి దక్కిన గుర్తింపు. వేదికపైకి భారత అథ్లెట్లు జాతీయ జెండాలతో చేరుకున్న దృశ్యం భారత క్రీడాభిమానులను ఆకట్టుకుంది. భారత్ సాధించిన పతకాలను చూపుతూ అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్ ఒక ప్రత్యేక వీడియోను షేర్ చేసింది.

### నాలుగో స్థానంలో భారత్

ఈ క్రీడల్లో భారత్ మొత్తం 85 పతకాలతో పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. వీటిలో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. గత ఎడిషన్ అయిన హాంగ్‌జౌ క్రీడల్లో సాధించిన 106 పతకాలతో పోలిస్తే ఇది 21 తక్కువ. అయినా ఈ ప్రదర్శనను తక్కువ చేసి చూడలేం. 2018 జకార్తా క్రీడల్లో భారత్ గెలిచిన 70 పతకాల కన్నా ఇది చాలా ఎక్కువ. చరిత్రలో రెండో అత్యుత్తమ ప్రదర్శనగా కూడా పరిగణిస్తున్నారు. అగ్ర స్థానంలో చైనా 341 పతకాలతో నిలవగా, ఆతిథ్య జపాన్ 269, దక్షిణ కొరియా 150 పతకాలతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటివరకు మొత్తం 778 పతకాలు సాధించింది.

### జట్టు క్రీడల్లో స్వర్ణ గర్జన

ఈ క్రీడల ప్రత్యేకత జట్టు క్రీడల్లో భారత్ చూపిన ఆధిపత్యం. క్రికెట్, కబడ్డీ, హాకీల్లో పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోనూ స్వర్ణాలు సొంతం చేసుకున్నారు. క్రీడల తొలి స్వర్ణం మహిళల టీ20 క్రికెట్‌లో వచ్చింది. పురుషుల ఫైనల్లో పాకిస్థాన్‌ను 19 పరుగుల తేడాతో ఓడించి భారత్ వరుసగా రెండోసారి టైటిల్ నిలబెట్టుకుంది. పురుషుల హాకీ జట్టు ఫైనల్లో మలేషియాను 5-1తో చిత్తు చేసింది. ఇది భారత్‌కు ఐదో ఆసియా క్రీడల హాకీ స్వర్ణం, పైగా వరుసగా రెండోసారి గెలిచిన ఘనత కూడా. మహిళల హాకీ జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ చైనాను 1-0తో ఓడించి 1982 తర్వాత తొలిసారి స్వర్ణం గెలిచింది. ఈ రెండు విజయాలతో పురుషుల, మహిళల హాకీ జట్లు 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించాయి. కబడ్డీలో కూడా రెండు టైటిళ్లనూ భారత్ నిలబెట్టుకుంది. మహిళల ఫైనల్లో ఇరాన్‌పై 37-34తో గెలిచింది.

### వ్యక్తిగత విభాగాల్లో మెరుపులు

నీరూ దాండాతోపాటు ఆర్చర్ కుంకుమ్ మొహద్ కూడా రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించారు. లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ రెండు రజతాలు, ఒక కాంస్యం గెలిచారు. అథ్లెట్ విత్య రామ్‌రాజ్ మహిళల 4ఇంటూ400 మీటర్ల రిలేలో స్వర్ణం, మిక్స్‌డ్ 4ఇంటూ400 మీటర్ల రిలేలో రజతం, 400 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్యం సాధించారు. షూటింగ్, ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్, గోల్ఫ్, అథ్లెటిక్స్‌లో కూడా స్వర్ణాలు వచ్చాయి. భారత్‌కు అత్యధిక పతకాలు అందించిన క్రీడ అథ్లెటిక్స్. అందులో 24 పతకాలు వచ్చాయి. అయితే అందులో స్వర్ణం ఒక్కటే. 9 రజతాలు, 14 కాంస్యాలు దక్కాయి. అంటే పోటీ ఎంత తీవ్రంగా ఉందో, అగ్రస్థానానికి భారత అథ్లెట్లు ఎంత దగ్గరగా వచ్చి ఆగిపోయారో ఈ గణాంకాలే చెబుతాయి.

### ఇక దోహా వైపు

ఖతార్ రాజధాని దోహా ఆసియా క్రీడలకు ఆతిథ్యమివ్వడం ఇది రెండోసారి. 2006లో ఇక్కడే జరిగిన క్రీడల్లో భారత్ 10 స్వర్ణాలు సహా 53 పతకాలతో ఎనిమిదో స్థానంలో నిలిచింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు భారత్ చాలా ముందుకు వచ్చింది. 2030 నాటికి ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే అథ్లెటిక్స్‌లో స్వర్ణాల సంఖ్య పెంచడం, టెన్నిస్ వంటి విభాగాల్లో బలాన్ని పుంజుకోవడం, వ్యక్తిగత క్రీడల్లో కొత్త తరాన్ని తీర్చిదిద్దడం ముఖ్యం. నగోయాలో భారత్ తన బలమేంటో, లోటేంటో రెండూ చూపింది. రాబోయే ఒలింపిక్స్ సైకిల్‌లో వాటిని ఎలా సరిదిద్దుకుంటామన్నదే అసలు పరీక్ష.

## ధోనీ మాటే హోప్‌కు మంత్రం

### టీమిండియాపై విండీస్ కెప్టెన్ శతక గర్జన



నామమాత్రమైన మూడో వన్డేలో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ అజేయ శతకంతో చెలరేగాడు. భారత బౌలర్లను ఎదుర్కొని జట్టుకు విజయాన్ని అందించి, వైట్‌వాష్ ముప్పునుంచి తప్పించాడు. అతని ఇన్నింగ్స్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మ్యాచ్ అనంతరం బహుమతి ప్రదానోత్సవంలో మాట్లాడిన హోప్, తన విజయ రహస్యం భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇచ్చిన సలహాయేనని వెల్లడించాడు. తొలి రెండు వన్డేల్లో ఓడిన విండీస్, ఛండీగఢ్‌లో మాత్రం గట్టిగా పోరాడింది. హోప్ 162 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. క్రీజులో పాతుకుపోయి భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. రన్‌రేట్ తగ్గకుండా సరైన సమయంలో గేర్ మార్చిన తీరు ఆకట్టుకుంది. ఒకప్పుడు చిన్న స్కోర్లకే అవుట్ అయ్యే అతను ఇటీవల భారీ స్కోర్లు ఎలా చేస్తున్నాడని అడిగితే, హోప్ ధోనీ పేరు చెప్పాడు.

“ధోనీతో ఒకసారి మంచి సంభాషణ జరిగింది. మనం అనుకునే దానికంటే ఎక్కువ సమయం మనకు ఉంటుంది. కాబట్టి తుది ఫలితం గురించి ఎక్కువగా ఆలోచించవద్దని చెప్పాడు. క్రీజులో నిలబడి పరుగులు సాధిస్తూ, మన శైలిలో లక్ష్యాన్ని తగ్గించుకుంటూ వెళ్లాలని, చివర్లో బౌండరీలపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చాడు” అని హోప్ తెలిపాడు.

భారత జట్టు స్లో ఓవర్ రేట్ కూడా తమకు కలిసొచ్చిందని హోప్ చెప్పాడు. టీమిండియా ఎన్ని ఓవర్లు వెనుకబడిందో తనకు తెలుసని, దాంతో అదనపు ఫీల్డర్‌ను వలయంలోకి తీసుకొస్తారని ఊహించానని అన్నాడు. వలయంలో కేవలం ఐదుగురు ఫీల్డర్లే ఉన్నప్పుడు పరుగులను అడ్డుకోవడం కష్టమని, ఆ అవకాశాన్ని వాడుకొని డెత్ ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డానని వివరించాడు. ఈ సిరీస్‌లో హోప్ మూడు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలతో కలిపి 278 పరుగులు చేశాడు. అతని స్ట్రయిక్ రేట్ 112.09. వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్న విండీస్ ఇక టీ20 సిరీస్‌పై దృష్టి పెట్టింది. అక్టోబర్ 6నుంచి భారత్‌తో టీ20 పోరు మొదలవుతుంది.

## రికార్డుల రణరంగంగా భారత్-పాక్ పోరు

### ఆసియా క్రీడల్లో వీక్షణల సునామీ



నగోయా: ఐచి-నగోయా ఆసియా క్రీడలుముగిసిన ఆదివారం ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) ఆసక్తికర గణాంకాలను వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ పురుషుల క్రికెట్ ఫైనల్, హాకీ సెమీఫైనల్ మ్యాచ్‌లు ఆసియా క్రీడల చరిత్రలోనే అత్యధికంగా వీక్షించిన మ్యాచ్‌లుగా నిలిచాయని ఓసీఏ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు తయ్యబ్‌ఇక్రమ్ తెలిపారు. శనివారం జరిగిన క్రికెట్ ఫైనల్ అత్యధిక వీక్షణలు సాధించగా, గురువారం జరిగిన హాకీ సెమీఫైనల్ కూడా రికార్డు స్థాయి ప్రేక్షకులను ఆకర్షించింది.అయితేవీక్షకుల సంఖ్యను, రెండింటిలో ఏది ముందుందనే వివరాలను ఓసీఏ బయటపెట్టలేదు. గతక్రీడలతో పోలికకూడా ఇవ్వలేదు.

### ఆ రెండు మ్యాచ్‌లు

గిఫు ప్రిఫెక్చరల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన హాకీ సెమీఫైనల్లో భారత్ 4-3తో పాకిస్థాన్‌ను ఓడించింది. తర్వాత ఫైనల్లో మలేషియాను ఓడించి స్వర్ణం గెలిచింది. క్రికెట్ ఫైనల్లో భారత్ 19పరుగుల తేడాతో పాక్‌పై గెలిచి టైటిల్ నిలబెట్టు కుంది. పాకిస్థాన్ తరఫున హసన్ నవాజ్ 96 పరుగులతో పోరాడినా జట్టు 192/6కే పరిమితమైంది.

### ఆదాయం, రికార్డులు

హాంగ్‌జౌ క్రీడలతో పోలిస్తే ఈసారి ఆదాయం దాదాపు 20శాతం పెరిగిందని ఓసీఏ తెలిపింది. డిజిటల్ రంగ వృద్ధి, వీక్షణల పెరుగుదలే ఇందుకు కారణం. భారత్-పాక్ క్రికెట్, హాకీ మ్యాచ్‌లకు టీవీలో భారీ ప్రేక్షకాదరణ లభించిందని ఓసీఏ అధికారులు చెప్పారు. ఈ క్రీడల్లో 54 ప్రపంచ రికార్డులు, 11 జూనియర్ ప్రపంచ రికార్డులు, 89 ఆసియా రికార్డులు, 212 ఆసియా క్రీడల రికార్డులు నమోదయ్యాయని ఓసీఏ డైరెక్టర్ జనరల్ హుస్సేన్ అల్ ముసల్లమ్ తెలిపారు. అథ్లెట్లకు ఉత్తమ వాతావరణం కల్పించినందుకే ఈ రికార్డులు సాధ్యమయ్యాయని ఆయన వాదించారు.

### వసతి ఫిర్యాదులు

అయితే క్రీడల నిర్వహణ పూర్తిగా సాఫీగా సాగలేదు. వసతి, రవాణా ఏర్పాట్లపై అథ్లెట్లు, జట్ల అధికారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. గదులు ఇరుకుగా ఉన్నాయని, పడకలు చిన్నవని విమర్శలు వినిపించాయి. అంచనాలకు మించి పెరిగిన సంఖ్య వసతి, రవాణా వ్యవస్థలపై ఒత్తిడి పెంచిందని చెబుతూ నిర్వాహక కమిటీ సెక్రటరీ జనరల్ సతోషి మురాటే క్షమాపణ చెప్పారు. కంటైనర్ ఆధారిత వసతిని కూడా ఇక్రమ్ సమర్థించారు. భారీ క్రీడా కార్యక్రమాల్లో సవాళ్లు సహజమని, వాటిని ఎదుర్కొన్న తీరే ముఖ్యమని అన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామన్నారు.

చైతన్య రథం సినిమా

సోమవారం 5 అక్టోబరు 2026 X


# సింగీతానికి సినీ పరిశ్రమ నివాళి



ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు కన్నుమూయడం పట్ల సినీలోకం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఆయన మృతి భారతీయ చలనచిత్ర రంగానికి తీరని లోటని సినీ ప్రముఖులు కొనియాడుతున్నారు. అగ్రనటులు కమల్ హాసన్, నందమూరి బాలకృష్ణ ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని ఘనంగా నివాళి అర్పించారు.

"సింగీతం కోరుకున్నట్లే తనలోని యవ్వనంతో పాటే తుదిశ్వాస విడిచారు. ఆయనలోని ఆ యువతత్వం అందరికీ లేదు. ఆ లక్షణం అందరికీ అబ్బాలని ఆయన చేయి పట్టుకుని నడిచిన స్నేహితులు, శిష్యుల్లో నేనూ ఒకడిని. ఆయన్ని కలిసినప్పటి నుంచి ఎంతో ఆరాధిస్తున్నా. ఇప్పుడు ఆయనలా జీవించాలని ఆశిస్తున్నా" – *కమల్ హాసన్*

"మా నాన్న తొలిసారి శ్రీకృష్ణుడిగా నటించిన 'మాయాబజార్' చిత్రానికి దర్శకుడు కె.వి. రెడ్డి దగ్గర సింగీతం సహాయకుడిగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఎన్నో నాన్న చిత్రాలకు ఆయన పనిచేశారు. అలా మా కుటుంబంతో ఆయనకు సినిమా రంగానికి అతీతమైన ప్రత్యేక బంధం ఏర్పడింది. మేమిద్దరం కలిసి మూడు అద్భుతమైన క్లాసిక్ చిత్రాలు చేశాం. భారతీయ సినిమాకే కొత్త ముద్ర వేసిన 'ఆదిత్య 369', తెలుగులో తొలి కంప్యూటర్ గ్రాఫిక్స్ చిత్రంగా చరిత్ర సృష్టించిన జానపద చిత్రం 'భైరవ ద్వీపం', పౌరాణిక చిత్రం 'శ్రీ కృష్ణార్జున విజయం'.. ఈ మూడూ ఎంతో ప్రత్యేకం. ఒకే దర్శకుడి సారథ్యంలో నేను చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రలు పోషించాను. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. తుదిశ్వాస విడిచే వరకూ ఆయన వివిధ భారతీయ భాషల్లో ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. చిత్ర పరిశ్రమకు ఆయన మరణం తీరని నష్టం. నందమూరి కుటుంబం తరపున ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" – *నందమూరి బాలకృష్ణ*

సింగీతం శ్రీనివాసరావు మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాను. ఆయన ఒక గొప్ప దార్శనికుడు. కొత్త ఆలోచనలను అన్వేషించడంలో ఆయనకున్న ధైర్యం, అద్భుతమైన ఊహాశక్తి.. భారతీయ సినిమాకు ఎన్నో చిరస్మరణీయమైన చిత్రాలను అందించాయి. సినీ రంగానికి ఆయన చేసిన విశేష కృషిని ఎప్పటికీ ఎంతో గౌరవంతో, ఆప్యాయతతో గుర్తుంచుకుంటాం. ఇటీవల ఆయన తెరకెక్కించిన 'సింగ్ గీతం' చిత్రం.. కథలపట్ల ఆయనకున్న అంతులేని తపనకు అద్భుతమైన నిదర్శనం. వయసు పైబడినా ఆయన మనసులో ఎప్పటికీ యువకుడే. కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఉత్సుకత, ఏదైనా సృష్టించాలనే ఉత్సాహం ఆయనలో ఎప్పుడూ ఉండేవి. సింగీతం కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి. ఆయన సినిమాలు రాబోయేతరాలతోనూ ఎప్పటికీ మాట్లాడుతూనే ఉంటాయి" – *చిరంజీవి*

"94 ఏళ్ల వయసున్నా సినిమా పట్ల ఎప్పటికీ నిత్యయవ్వనంగా ఉండే హృదయం ఆయనది. సినిమా పట్ల ఆయనకున్న అంకితభావమే ఆయన గొప్ప వారసత్వం" – *రవితేజ*

"భారతీయ సినిమా దిగ్గజం ఇక లేరు. సింగీతం శ్రీనివాసరావు అసాధారణమైన ప్రతిభ కలిగిన చిత్రనిర్మాత. భారతీయ సినిమా ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" – *మహేశ్ బాబు*

"సింగీతం సర్.. మీ నమ్మకాలు, ఆలోచనలు, కథలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి. 'పెళ్లిచూపులు' సినిమా విడుదలైనప్పటి నుంచి మీరు నాపై చూపిన ప్రేమ, ఆప్యాయతను నేను మర్చిపోలేను" –విజయ్ దేవరకొండ

ఆదిత్య 369, పుష్పక విమానం, విచిత్ర సోదరులు, మైకేల్ మదన కామ రాజు, భైరవద్వీపం.. ఇలా మీ సినిమాలు చూస్తూ, ఆ అద్భుత ప్రపంచాల్లో విహరిస్తూ పెరిగిన వాళ్లలో నేనూ ఒకడిని. ప్రతి సినిమాలోనూ మీరు చేసిన ప్రయోగాలు, సినిమా మీద మీకున్న తపన మాకు ఎప్పటికీ స్ఫూర్తి. మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా, మీరు సృష్టించిన వెండితెర అద్భుతాలు మా గుండెల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటాయి" –*క్రిష్ జాగర్లమూడి*



## 'పద్మభూషణ్'కు అర్హుడు

దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి (95) సినీ పరిశ్రమకు తీరని లోటని నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "సింగీతం తీసిన ప్రతి సినిమా ప్రయోగాత్మకమే. చివరి శ్వాస వరకు డైరెక్ట్ చేస్తూనే ఉండాలనుకున్నారు. చివరగా 'సింగ్ గీతం' తెరకెక్కించా రు. ఆయన పద్మభూషణ్‌కు అర్హుడు. పద్మ అవార్డులకు దరఖాస్తు చేయా లని ఎన్నోసార్లు ఆయన్ని కోరాం. ప్రయోగాత్మక చిత్రాలు తీసిన సింగీ తం వంటి దర్శకుడికి సముచిత గౌరవమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వా లపై ఉంది. సింగీతం పేరును పద్మ అవార్డులకు సిఫార్సు చేయాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరుతున్నా" అని కాట్రగడ్డ ప్రసాద్ పేర్కొన్నారు.

# 'రణబాలి'.. రాత మార్చేనా?



టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోల్లో విజయ్ దేవరకొండ ఒకరు. అయితే, ఎంత వేగంగా ఎదిగారో.. అంతే వేగంగా బాక్సాఫీస్ పరాజయాలనూ ఎదుర్కొన్నారు. 2018లో వచ్చిన 'గీత గోవిందం', 'టాక్సీవాలా' చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న ఆయనకు, తర్వాత మాత్రం ఆశించిన స్థాయిలో హిట్ పడలేదు. దీంతో ఇప్పుడు అక్టోబర్ 16న విడుదల కానున్న 'రణబలి'పై విజయ్ భారీ ఆశలు పెట్టుకున్నారు. 'డియర్ కామ్రేడ్'తో మొదలైన విజయ్ పరాజయాల పరంపర 'వరల్డ్ ఫేమస్ లవర్', 'లైగర్' చిత్రాలతో కొనసాగింది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో వచ్చిన 'లైగర్' నిరాశపరచడం ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపింది. అనంతరం వచ్చిన 'ఖుషి' యావరేజ్ ఫలితంతో కొంత ఊరటనిచ్చినా, ఆ విజయాన్ని కొనసాగించలేకపోయారు. 'ది ఫ్యామిలీ స్టార్', 'కింగ్‌డమ్' చిత్రాలూ ఆశించిన వసూళ్లు సాధించకపోవడంతో విజయ్ కెరీర్‌లో సక్సెస్ గ్యాప్ మరింత పెరిగింది. దాదాపు ఎనిమిదేళ్లుగా సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండకు 'రణబలి' కీలకం. సినిమా విజయవంతమైతే బాక్సాఫీస్ మార్కెట్‌కు మళ్లీ ఊపిరి అందినట్లే. అందుకే ఈ చిత్రంపై అభిమానులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ ఆసక్తి నెలకొంది. అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానున్న 'రణబలి' విజయ్‌కు హిట్ ట్రాక్‌ను తిరిగి అందిస్తుందా? ఆయన స్టార్‌డమ్‌కు పూర్వవైభవం తీసుకొస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# బాలయ్యకు విలన్‌గా రాజశేఖర్..?



ప్రతినాయకుడి పాత్ర నిజమైతే ఈ కాంబినేషన్ మరింత ఆసక్తికరమే.

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై టాలీవుడ్‌లో ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తుండగా, తాజాగా ఇందులో సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్రలో నటించనున్నారనే ప్రచారం ఊపందుకుంది. అంతేకాదు.. సినిమాలో భయంకరమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నట్లు టాక్. మరోవైపు బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయనున్నారనే వార్తా ఆసక్తి రేకెత్తిస్తోంది. తండ్రి, కొడుకులుగా రెండు భిన్నమైన పాత్రల్లో బాలయ్య కనిపిస్తారని బలంగా వినిపిస్తోంది. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమా తొలి షెడ్యూల్‌ను డిసెంబర్ మొదటి వారంనుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. కుటుంబ భావోద్వేగాలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్నమైన కథాంశంతో కొరటాల శివ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు టాక్. 'దేవర' తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ, పాత్రల రూపకల్పనపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు సమాచారం. సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలయ్య ద్విపాత్రాభినయం, రాజశేఖర్

# జేసన్‌తో సినిమా చేస్తానన్న అట్లీ

తమిళ స్టార్ హీరో విజయ్‌తో 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు అట్లీకి ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు చేస్తున్న ఆయన.. తాజాగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్‌తో కలిసి పనిచేసే అవకాశంపై ఆసక్తికరంగా స్పందించారు. భవిష్యత్తులో జేసన్‌తో తప్పకుండా సినిమా చేస్తానని సంకేతాలిచ్చారు.జేసన్ సంజయ్ తమకు తమ్ముడిలాంటి వ్యక్తి అని పేర్కొన్న అట్లీ.. తమ దగ్గర కొన్ని కథలున్నాయని, సినిమాలు చేయడం తమకుబాగా తెలిసిన విషయమన్నారు. అయితే ఈ కాంబినేష న్‌లో సినిమా ఎప్పుడు ప్రారంభమవు తుంది? అట్లీ దర్శకత్వం వహిస్తారా? లేక జేసన్ దర్శ కత్వంలో ఆయన నిర్మాతగా వ్యవహరి స్తారా? అనే విషయాలపై స్పష్టత ఇవ్వ లేదు. సరైన సమయం, కథ, ప్రాజెక్ట్ కుదిరినప్పుడు కలిసి పనిచేస్తామని తెలిపారు.



విజయ్‌కుమారుడిగా సినీ నేపథ్యం ఉన్నప్పటికీ, జేసన్ సంజయ్ దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. సందీప్ కిషన్, ఫారియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటించిన 'సిగ్మా'తో ఆయన దర్శకుడిగా ప్రయాణం ప్రారంభించారు. మరోవైపు విజయ్‌తో అట్లీకి ఉన్న అనుబంధం, జేసన్‌తో సాన్నిహిత్యం నేపథ్యంలో ఈ కాంబినేషన్‌పై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం అధికారికంగా ప్రాజెక్ట్ ఖరారు కాకపోయినా, భవిష్యత్తులో వీరిద్దరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలపై సినీ వర్గాల్లో చర్చ మొదలైంది.

## 'భోగి' టీజర్ వచ్చేసింది..

శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భోగి'. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. శర్వానంద్ 'గంగ'గా, అనుపమ 'కందుల సులోచన రాణి'గా కనిపించ నున్నారు. 1960ల నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం టీజర్‌ను విడుదల చేసింది. కెకె రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చారు. పీరియాడిక్ నేపథ్యంతో రూపొందుతున్న 'భోగి' నవంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. టీజర్‌తో సినిమా ప్రచారాన్ని చిత్రబృందం మరింత వేగవంతం చేసింది.